పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 88 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 29-6-2026 పేజీలు 12 వెల 5/-

## ప్రక్షాళనకు అడ్డుపడితే మూసీలో వేసి తొక్కుతాం..

- కాలుష్యంతో ప్రజలు అనుభవిస్తున్న గోస చూస్తున్నాం

### కలెక్షన్లు, ఎలక్షన్లు, సెలక్షన్లే బీఆర్ఎస్ చేసిన త్యాగాలు



### నల్లగొండ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**నల్లగొండ, జూన్ 28 మీడియా టుడే**

మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడ్డా, ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ ప్రభుత్వం వెనక్కి తగ్గబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అడ్డొచ్చిన వారిని మూసీలో వేసి తొక్కి మరీ ప్రక్షాళన చేసి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యంతో ప్రజలు ఎంత గోస అనుభవిస్తున్నారో చూస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ.. సబర్మతి నదిని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి.. యమునా నదిని ప్రక్షాళన చేసిన దానికంటే గొప్పగా మూసీని ప్రక్షాళించి ప్రపంచ దేశాల నుంచి ఇక్కడకు వచ్చి చూసి వెళ్లేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.13,006.27 కోట్లతో చేపట్టిన హ్యామ్ రోడ్ల పథకానికి ఆదివారం నల్లగొండ జిల్లా కనగల్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి సంబంధించి అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ రూ.83 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీపై విమర్శలు చేశారు. “రెండున్నరేళ్లలో రేవంత్‌రెడ్డి ఏం తెచ్చారు, ఏం చేశారు అని అడుగుతున్నారు. వారికి సవాల్ విసురుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, పన్నెండేళ్ల కేంద్రంలోని బీజేపీ పాలన, రెండున్నరేళ్ల మా ప్రజాపాలనపై అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రత్యేకంగా చర్చిద్దాం. తెలంగాణ ప్రజలకు ఎవరం ఏం చేశామో తేలుద్దాం” అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నేతలు పదే పదే త్యాగాలు చేశామని, తమ త్యాగాల పునాదుల మీద రాష్ట్రం ఏర్పాటైందని చెబుతున్నారని, అసలు త్యాగాలు ఎవరివని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. “రాజీనామాలు, కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లతో పబ్బం గడిపిన మీది త్యాగమైతే.. తెలంగాణ తొలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే తప్ప పదవులు చేపట్టబోనని ప్రతిన బూనిన కొండా లక్ష్మణ్‌బాపూజీ త్యాగం ఏమవుతుంది? మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి, తన ఆరోగ్యాన్ని పణంగా పెట్టి నల్లగొండ గడ్డపై ఆమరణ దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్యాగం ఏమవుతుంది? రూ.100తో పెట్రోల్ తెచ్చుకుని, అర్ధరూపాయి పెట్టి అగ్గిపెట్టె తెచ్చుకోలేని అగ్గిపెట్టెరావుది త్యాగమా? లేక ఒంటి నిండా మంట పెట్టుకుని నిలువునా దహించుకుపోయిన అమరుడు శ్రీకాంతాచారిది త్యాగమా? మీవి త్యాగాలైతే.. కానిస్టేబుల్ కిష్టయ్య, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, యాదయ్య చేసినవి ఏమవుతాయి?” అని రేవంత్ నిలదీశారు. రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం సృష్టించిందని ఆరోపించారు. రూ.60 వేల కోట్ల నుంచి రూ.8 లక్షల కోట్లకు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. బావ, బావమరిది (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) తోడేళ్లలా తెలంగాణ మీద పడి తిరుగుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలెవరూ మళ్లీ వారు రావాలని కోరుకోవడం లేదని, వారి కుటుంబం, వారి దోపిడీకి, దొంగతనాలకు అండగా ఉన్నవారే మళ్లీ వారి పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు మాత్రం వారిని శాశ్వతంగా సామాజిక బహిష్కరణ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని నల్లగొండ గడ్డమీద నుంచి వేలాది మంది చెబుతున్నారని, వాళ్లను ఉప్పుపాతర వేశామని చెబుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఆ పార్టీ నేతలు ఒంటి నిండా విషం నింపుకొని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్

### పశ్చిమాసియా సంక్షోభ సమయంలో.. ప్రజలు నా విజ్ఞప్తులను మన్నించారు

### దేశ ప్రజల ఈ ఐక్యతే భారత్ బలం.. ‘మన్ కీ బాత్’లో ప్రధాని నరేంద్రమోదీ



**న్యూఢిల్లీ, జూన్ 28 మీడియా టుడే**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా తాను చేసిన విజ్ఞప్తిని మన్నించి.. దేశ ప్రయోజనాల కోసం బంగారం కొనుగోళ్లు తగ్గించుకున్న ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ‘మన్ కీ బాత్’ 135వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. వివాహాలు వంటి వేడుకల్లో కూడా బంగారం కొనకుండా ప్రజలు పాత బంగారాన్నే పునర్వినియోగిస్తూ దేశభక్తిని చాటుతున్నారంటూ కొనియాడారు. విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకోవడం, కార్ పూలింగ్, మెట్రో ప్రయాణాల ద్వారా ఇంధనాన్ని ఆదా చేయడం, రైతులు రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని అవలంబించడం వంటి ప్రజా భాగస్వామ్య శక్తే అంతర్జాతీయ సంక్షోభ సమయాల్లో భారతదేశాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రక్షణ రంగంలో జూన్ నెలలో సాధించిన విజయాలు ప్రతి పౌరుడికీ గర్వకారణమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంతో పాటు, అహ్మదాబాద్‌లో జరిగిన ‘ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్’లో 102 స్వర్ణాలు సహా 114 పతకాలు సాధించి భారత్ అగ్రస్థానంలో నిలవడంపై క్రీడాకారులను ప్రధాని అభినందించారు. హిందూ మహా సముద్రాన్ని అవకాశాల సముద్రంగా మార్చడమే లక్ష్యంగా సీషెల్స్‌తో కలిసి పని చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ, ఉన్నతాధికారులతో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆదివారం ఉదయం చర్చించారు. అనంతరం ఓ ప్రత్యేక కార్యక్రమంలో సీషెల్స్ ప్రభుత్వం ప్రధాని మోదీకి “గార్డియన్ ఆఫ్ ద బ్లూ హారిజన్” పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది. పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి చెందుతున్న ద్వీప దేశాలకు ప్రధాని మోదీ అందిస్తున్న సహకారానికి గుర్తింపుగా సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ ఆ పురస్కారాన్ని అందజేశారు.

## సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్



**న్యూఢిల్లీ, జూన్ 26: మీడియా టుడే**

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్షకు దిగారు. నీట్ అవకతవకలకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలంటూ జూన్ 20 నుంచి కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసనకు వాంగ్‌చుక్ మద్దతు ప్రకటించారు. అయితే, ఆయన దీక్షకు దిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ పోలీసులు జంతర్‌మంతర్ వద్ద శానిటేషన్ సౌకర్యాలు నిలిపివేశారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఆరోపించారు. నిరసన స్థలంలో తాగునీటి కనెక్షన్ కూడా లేదని, కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వాంగ్‌చుక్ వయసు, ఆరోగ్య సమస్యల గురించి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## దమ్ముంటే ముందస్తు ఎన్నికలకు రా!

### ఎవరి సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

### సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్



**సిద్దిపేట జూన్ 28 మీడియా టుడే**

“ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవ ఉంటే, దమ్ముంటే ఇప్పుడే అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు రావాలి. ఎవరి సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలోనే చూసుకుందాం” అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. సీఎం హోదాలో ఉండి పాలన గాలికొదిలేసి, తన ఎత్తు, రూపం గురించి దిగజారి మాట్లాడటం రేవంత్‌రెడ్డికే చెల్లిందని మండిపడ్డారు. హరీశ్‌రావు ఆదివారం సిద్దిపేటలో జరిగిన బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ సభలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. కర్ణాటకలో ముగ్గురు సీఎంల మీటింగ్‌పై, కృష్ణా–గోదావరి జలాల్లో తెలంగాణ హక్కుల రక్షణపై నేను ప్రశ్నిస్తే.. రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేక నల్లగొండ వెళ్లి పరుష పదజాలంతో తిడుతూ తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తాను, జగదీశ్‌రెడ్డి పొట్టిగా ఉన్నా ప్రజలకు సేవ చేయడంలో పొడుగ్గానే ఉన్నామని, రేవంత్ బుద్ధి, ఆలోచనలు పొట్టివి కాబట్టే అలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

## నితిన్ నబీన్ పర్యటన ఓ ఫ్లాప్ షో

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణ

**హైదరాబాద్, జూన్ 28 : మీడియా టుడే**

బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన ఓ ఫ్లాప్ షోగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ బీజేపీ నాయకులు చిన్న సమావేశాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేకపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో గెలుస్తామని ప్రగల్భాలు పలికే ముందు వాస్తవాలు సరి చూసుకోవాలన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం నుంచి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించి ఆ తర్వాత మిగతా విషయాలపై మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణకు నితిన్ నబిన్ సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. లక్ష కోట్ల కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో సమాధానం చెప్పాలన్నారు. మతపరమైన రాజకీయం కోసమే పేర్ల మార్పును తెరపైకి తెస్తున్నారు తప్ప, నగర అభివృద్ధిపై బీజేపీ వద్ద ఎలాంటి రోడ్ మ్యాప్ లేదని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

## ఉమ్మడి కుటుంబాలు మళ్లీ రావాలి!

### అదే సమాజానికి, వ్యక్తులకు ఎంతో బలం

### నాడు పిల్లలను విలువలతో పెంచడంలో నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యలది కీలక పాత్ర

### పిల్లల పెంపకంలో తండ్రులకూ బాధ్యత

### సంతానం అంటే ‘సంపద’ అనే పరిస్థితి

### ఎంత మంది పిల్లలను కన్నా ప్రోత్సహిస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

### చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సీఎం



**అమరావతి, జూన్ 28 మీడియా టుడే**

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని, అలాంటి వ్యవస్థ మళ్లీ రావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. జాతీయ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా ఆదివారం గుంటూరు జిల్లా ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని ఆడించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులతో ముఖ్యమంత్రి మాట్లాడి వారి వివరాలు అడిగారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళ్తున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో భర్త, పురుషులు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. పిల్లల్ని కని, పెంచడం, వారి ఆలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదని చెప్పారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉంటే పిల్లల పెంపకంలో పెద్దవాళ్లు భాగస్వాములు అయ్యేవారని అన్నారు. పిల్లలను విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని, సంతానం అంటే సంపద అనే పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే ఇద్దరు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి కుటుంబాలే సమాజానికి, వ్యక్తులకు కూడా ఎంతో బలాన్ని ఇస్తుందని తెలిపారు.

**49 లక్షల మందికి చుక్కల మందు**

రాష్ట్రంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలుకు చేసిన ఏర్పాట్లను ఆరోగ్యశాఖ అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు వయసున్న సుమారు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ కమిషనర్ చక్రధర్‌బాబుతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ‘సర్’ అంటే భయమెందుకు?

### మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఈసీని విమర్శించడం విడ్డూరం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 28 మీడియా టుడే**

‘ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) అంటే మజ్లిస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు భయపడుతున్నాయి. ఆ పార్టీలు ఎన్నికల సంఘంపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నాయి?’ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని, బయట రాష్ట్రాల ఉద్యోగులను తీసుకురాలేదని, అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల సంఘంపై విమర్శలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. పాతబస్తీలో అనేక దొంగ ఓట్లు ఉన్నాయని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులు, రోహింగ్యాలు హైదరాబాద్‌లోని కొన్ని బస్తీల్లో నివసిస్తున్నారన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. దొంగ ఓట్ల నిర్మూలనకు ఎస్ఐఆర్ సరైన మార్గమని చెప్పారు. ఈ దేశ పౌరుడు కాని ఏ వ్యక్తీ ఓటర్ల జాబితాలో ఉండకూడదన్నారు. దేశం కోసం, హైదరాబాద్ రక్షణ కోసం సర్‌లో పాల్గొనాలని, బీజేపీ కార్యకర్తలు ఒక్క ఇల్లు కూడా వదలకుండా తిరగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటును హైదరాబాద్‌కు మార్చుకుంటే రేషన్ కార్డు, పెన్షన్ పోతాయని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, ఓటు హక్కుకు సంక్షేమ పథకాలతో సంబంధం లేదని చెప్పారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రం గత పన్నెండేళ్లలో తెలంగాణ కోసం లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పులు చేస్తూ తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలకు సున్నం కూడా వేయలేని పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ రాజకీయాలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు.

## సుప్రీం కొలీజియంలోకి జస్టిస్ పీఎస్ నరసింహ

### జస్టిస్ జె.కె. మహేశ్వరి పదవీ విరమణతో చోటు

**న్యూఢిల్లీ, జూన్ 28: మీడియా టుడే**



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె. మహేశ్వరి ఆదివారం పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ పి.ఎస్. నరసింహ సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టులో ఐదో సీనియ ర్ న్యాయమూర్తిగా ఆయన 2028 మే 2న పదవీ విరమణ చేసే వరకు కొలీజియంలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు కొలీజియంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.ఎస్ నరసింహ సభ్యులుగా ఉంటారు. 1963 మే 3న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ పీఎస్ నరసింహ.. నిజాం కళాశాలలో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేశారు.

# సమయస్ఫూర్తితో బాలికను రక్షించిన దంపతులకు సీపీ సజ్జనర్ సత్కారం

**ఆపదలో ఉన్న చిన్నారిని కాపాడటంలో రమేష్, మువ్వాలమ్మ దంపతులు చూపిన**

**చొరవ, సమయస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి - వీసీ సజ్జనర్, ఐపీఎస్**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 28: ఏడేళ్ల బాలికను లైంగిక దాడి నుంచి సమయస్ఫూర్తితో రక్షించిన దంపతులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అభినందించారు. బషీర్‌బాగ్‌లోని సీపీ కార్యాలయంలో శనివారం కొల్లాటి రమేష్, మువ్వాలమ్మ దంపతులను ఆయన శాలువాతో సత్కరించి, నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆడుకుంటున్న ఓ ఏడేళ్ల చిన్నారికి రూ.20 ఇస్తానని ఆశ చూపి, మహ్మద్ శంషుద్దీన్ (60) అనే రిక్షా కార్మికుడు తన రిక్షాపై ఎక్కించుకొని వెళ్లాడు. ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు. ఈ క్రమంలో స్థానికంగా నివసించే రమేష్, మువ్వాలమ్మ దంపతులు నిందితుడి దుశ్చర్యను గమనించి తక్షణమే స్పందించారు. నిందితుడి బారి నుంచి బాలికను సురక్షితంగా రక్షించడమే కాకుండా, డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడు మహ్మద్ శంషుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. సమాజంలో నేరాల నియంత్రణకు పౌరుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఇటువంటి అకృత్యాలకు అడ్డుకట్ట వేయాలంటే పోలీసుల నిఘాతో పాటు పౌరుల అప్రమత్తత కూడా అంతే ముఖ్యమన్నారు. "మన చుట్టుపక్కల ఏం జరుగుతుందో గమనిస్తూ ప్రతి పౌరుడూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాధారణ పరిస్థితులు కనిపిస్తే తక్షణమే డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలి. ఆపదలో ఉన్న చిన్నారిని కాపాడటంలో రమేష్, మువ్వాలమ్మ దంపతులు చూపిన చొరవ, సమయస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డీసీపీ రమణా రెడ్డి, బోరబండ ఎస్‌హెచ్‌ఓ ఇన్‌స్పెక్టర్ సురేందర్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతే ప్రభుత్వ మొదటి బాధ్యత

**పిల్లల ప్రాణాల కంటే గొప్పది ఏదీ కాదు - సామాజిక కార్యకర్త, న్యాయవాది వి. రవికృష్ణ**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 28:** విద్య అనేది వ్యాపారం కాదు... రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు (ఆర్టికల్ 21ఏ) అని సామాజిక కార్యకర్త, న్యాయవాది వి. రవికృష్ణ అన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళు,, ప్రీ-స్కూళ్లు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి విద్యాసంస్థకు చట్టబద్ధమైన గుర్తింపు, భవన భద్రత, ఫైర్ సేఫ్టీ, స్ట్రక్చరల్ స్టెబిలిటీ, పరిశుభ్రత, తాగునీరు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు తదితర తప్పనిసరి ప్రమాణాలు అమలులో ఉన్నాయా అనే అంశంపై సమగ్ర తనిఖీలు అత్యవసరం అని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లలో జరిగిన అగ్ని ప్రమాదాలు అమాయక విద్యార్థుల ప్రాణాలను బలిగొన్నాయి. అలాంటి విషాదాలు తెలంగాణలో జరగక ముందే ప్రభుత్వం, సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలి. నేను ఈ అంశంపై ప్రజాప్రయోజన ప్రాతినిధ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి మరియు సంబంధిత అధికారులకు సమర్పించాను అని చెప్పారు. నా ప్రధాన డిమాండ్లు: 1. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ స్కూళ్లు ఽ ప్రీ-స్కూళ్లపై ప్రత్యేక తనిఖీలు 2. గుర్తింపు లేని లేదా చట్టపరమైన నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపు 3. ఫైర్ సేఫ్టీ, భవన భద్రత, మౌలిక వసతులపై ప్రత్యేక ఆడిట్ 4. జిల్లా వారీగా గుర్తింపు పొందిన విద్యాసంస్థల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచడం 5. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు... ప్రమాదం జరగకుండా నివారించడమే నిజమైన పరిపాలన. పిల్లల భద్రతే ప్రభుత్వ మొదటి బాధ్యత.



## భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి వి నరసింహారావు 105 వ జయంతి వేడుకలు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి వి నరసింహారావు 105 వ జయంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘననివాళులర్పించినైనది .అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం ఈ సందర్భంగా శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు మాట్లాడుతూ స్వర్గీయ పి వి నరసింహారావు బహుభాషా కోవిదుల అని,ప్రధాని పదవిని అధిష్ఠించిన మొదటి దక్షిణాదీయుడు, ఒకే ఒక్క తెలుగు వాడని,భారత ఆర్థికవ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజవేసి,కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకొన్న వ్యక్తి అని అదే విధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,ఖమ్మం రూరల్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్,తుమ్మలపల్లి హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల లక్ష్మీ నరసింహారావు,మూదుముంతల గంగరాజు యాదవ్, కొత్తి రాజశేఖర్, పాటి నర్సయ్య,మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరు వెంకటేశ్వరరావు, కె కె సి అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,నూకారపు వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు,సంపటం నరసింహారావు,కాశీని శ్రీనివాస్,నారపోగు సుదర్శన్, రమణ,ప్రతాపరెడ్డి, లక్ష్మీఅన్నపూర్ణ,నల్లమోతు రవి కుమార్,మాధవరావు, ఫరీద్ ఖాద్రి, ఫజల్,యశ్వంత్, కుక్కల రామకృష్ణ, పగిడిముక్కల విజయ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూన్28**

పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం పట్టణంలోని హమాలీవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రభుత్వ ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 'పల్స్ పోలియో' పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కలెక్టర్,ప్రజాప్రతినిధులు, అధికారులు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా నివారించి, రాబోయే తరాలకు అంగవైకల్యం లేని ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 0 నుండి 5 సంవత్సరాల (ఐదేళ్లలోపు) వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించాలని స్పష్టం చేశారు. గతంలో పోలియో చుక్కలు వేయించామనే కారణంతో ఈ విడతను నిర్లక్ష్యం చేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గత రికార్డులు లేదా గతంలో తీసుకున్న టీకాలతో సంబంధం లేకుండా, పల్స్ పోలియో ప్రతి ఐదేళ్లలోపు పిల్లలందరికీ మళ్ళీ చుక్కల మందు వేయించడం శాస్త్రీయంగా ఎంతో అవసరమని వివరించారు. అపోహలు సందేహాలకు తావు ఇవ్వకుండా, ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల, ఆరోగ్యకరమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ఔషధ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పద్మవార్ రాకేష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సాధన, డిప్యూటీ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, సుమలత, కాలనీ వాసులు, చిన్నారులతో పాటు తల్లిదండ్రులు, ఇతర అధికారులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 24 లోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలు**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూన్28**

జిల్లా పౌరులందరూ బాధ్యతగా జూలై 24 లోగా తమ వివరాలను నమోదు చేసుకుని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని హమాలీవాడ, భాగ్యనగర్ కాలనీల్లో ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో పర్యటిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారం ను ఓటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుండి ప్రారంభమై జూలై 24 వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ఓటర్ల వివరాల సేకరణ, సవరణలు, అనుసంధాన ప్రక్రియను ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ చిట్టీలు అందజేసే బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శిస్తారని, వారు ప్రతి కుటుంబానికి రెండు జతల ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ ఫారాలను సక్రమంగా పూరించి, తమ ప్రస్తుత ఓటు వివరాలను 2002 ఓటర్ల జాబితాతో తమ పేరు లేదా తమ కుటుంబ సభ్యులైన తల్లి, తండ్రి, తాత, నానమ్మ/అమ్మమ్మ తదితరుల వివరాలు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, లింక్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఆ వివరాలను ప్రస్తుత పూరిస్తున్న ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపరచాల్సి ఉంటుందని, ఆ తర్వాత పూర్తిగా నింపిన ఫారాన్ని సంతకం చేసి, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను జతపరిచి సంబంధిత బీఎల్ఓకి అందజేయాలన్నారు. ఇందులో ఒక కాపీని బీఎల్ఓ తీసుకుంటారని, మరో కాపీని ఓటరు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు వివరాలను తెలుసుకోవడానికి బీఎల్ఓలను సంప్రదించవచ్చని, లేదా సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు సొంతంగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి, 'హమ్మారీఎన్న' ఎప్ ఇన్ ... ఆప్షన్ ద్వారా తమ సమాచారాన్ని ఉచితంగా తెలుసుకోవచ్చని సూచించారు. 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత ఓటును లింక్ చేయడం వల్ల ఓటు కట్ అవుతుందనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అటువంటి అపోహలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఒక్కరి ఓటు ఖచ్చితంగా భద్రంగా ఉంటుందని, ఈ ఫారాలు ఇవ్వని వారి ఓట్లు మాత్రమే భవిష్యత్తులో తొలగించబడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ ఎన్నికల ఓటర్ల సవరణ ప్రక్రియలో పాల్గొనడం ప్రతి పౌరుని యొక్క ప్రాథమిక బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. కాబట్టి జిల్లాలోని పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించి, జూలై 24 లోగా తమ వివరాలను నమోదు చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ పద్మవార్ రాకేష్, గంట జీవన్, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు, కాలనీ వాసులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలియో చుక్కలతో చిన్నారుల జీవితాల్లో వెలుగులు

**సర్పంచ్ దండెవేన సంధ్య బాణేష్**



**మంథని జూన్ 28 (మీడియా టుడే):** జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య పాల్గొని 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో చుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించాలని 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆమె వెల్లడించారు. పోలియో రహిత గ్రామంగా గుంజపడుగు గ్రామాన్ని తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని ఆమె గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు గ్రామంలో అమలవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ , ఎం ఎల్ పి హెచ్ వైష్ణవి, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిట్లం ప్రధాన రహదారి పై డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 28:** పిట్లం గ్రామంలోని ప్రధాన రహదారిపై చాలా కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చేపట్టిన పనులను గ్రామ సర్పంచ్ కమ్మరి చంద్రశేఖర్ ఆదివారం పరిశీలించారు. సమస్య తీవ్రతను అధికారులతో చర్చించి, అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని సర్పంచ్ తెలిపారు. డ్రైనేజ్ సమస్య పూర్తిగా పరిష్కారమయ్యేలా నాణ్యతతో పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అవైజ్ బేగ్, పంచాయతీ కార్యదర్శి బలరాం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం సామాజిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌సీ లో పల్స్ పోలియో చుక్కల పంపిణీ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 28:**



పిట్లం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తూ వైద్యులు పోలియో నివారణ ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో (ఆర్ బి ఎస్ కే ) వైద్యులు అర్జున్ చిన్నారులకు పోలియో వేయగా, వైద్యురాలు శుభాంగి కూడా ప్రభుత్వ ఆస్పత్రిలో పిల్లలకు పోలియో చుక్కలను అందించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు సహకరించాలని వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ (ISKO) ఆధ్వర్యంలో అన్నపూర్ణ కరాటే డోజో బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ & సర్టిఫికేషన్ కార్యక్రమం విజయవంతం



**రిపోర్టర్ బాలాపూర్ మండల్ జూన్ 28 న్యూస్,** బాలాపూర్ మండలం, మల్లాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ (గ్రామ) మల్లాపూర్ పాఠశాలలో 2026 జూన్ 28న ఇండియన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ (ISKO) ఆధ్వర్యంలో అన్నపూర్ణ కరాటే డోజో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ & సర్టిఫికేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రాండ్ మాస్టర్ వి. నరేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమాన్ని చీఫ్ ఆర్గనైజర్ మాస్టర్ కె. శరత్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. కరాటే ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 25 మంది విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేయబడింది. కార్యక్రమంలో విద్యార్థులు కరాటే ప్రదర్శనలు ఇచ్చి అందరిని ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు, క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శాబాష్ "బోరంచు" ని పనితీరు చాల బాగుంది

**రైతు సమస్యలు పరిష్కరించడంలో మీరు చాలా గ్రేట్!**

**మీలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి చాలా అవసరం**

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాకాంత్ రెడ్డి కి మంత్రులు జూపల్లి, అజారోద్దీన్ ప్రశంసలు**

**మంత్రుల జిల్లా పర్యాటనలో అనుహ్య పరిణామం**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ జూన్28**

ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పనితీరుపై రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు ,అజారోద్దీన్ లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపిన అనుహ్య పరిణామం ఆదిలాబాద్ లో జరిగింది. శనివారం ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం కొరకు జిల్లాలో పర్యటించిన రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర మైనర్టీ శాఖ మంత్రి అజారోద్దీన్ లు బోరంచు శ్రీకాంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఈటీవల జొన్నల కొనుగోలులో రైతులు ఎదుర్కొన్నా సమస్యలనూ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రతి పక్ష పార్టీలకు అవకాశం ఎవ్వకుండా వ్యూహాత్మకంగా సమస్యలు పార్కిరం చేయడం పట్ల మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ లో మీలాంటి నాయకులు చాల అవసరం అని వెల్లడించారు. బోరంచు పనితీరు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి నాయకుడు పనిచెయ్యాలని సూచించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు

మీడియా టుడే
సోమవారం, జూన్ 29, 2026

## పల్స్ పోలియో కార్యక్రమం లెనినునగర్ హుడా కమిటీహాల్ లో పాల్గొన్న సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్ మండల్ రిపోర్టర్ జూన్ -28 న్యూస్,

అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను ప్రాణాంతకమైన పోలియో వ్యాధి (పక్షవాతం) బారి నుంచి రక్షించి, భవిష్యత్తులో ఈ మహమ్మారిని సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడానికి పోలియో చుక్కలు (పల్స్ పోలియో) వేయిస్తారు కావున ప్రతి ఒక్కరు తమతమా పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు ఈ కార్యక్రమం లో సాగర్ శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మనాచారీ,తదితరులు పాలుగోన్నారు

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని ఐటీడీఏ పివో మంద మకరందు

మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్28



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సర్పంచ్ అనిత, అదనపు వైద్యశాఖ అధికారి డా.కుడిమెత మనోహర్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ, గ్రామాలు, తండాలు, దూర ప్రాంతాల్లోని చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు వేయించాలి: నల్లెంకి ధన్ రాజ్ గౌడ్**



మీడియాటుడే రిపోర్టర్ బాలాపూర్ మండల్ జూన్ 28 న్యూస్,

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ భగత్ సింగ్ నగర్ బస్తీ దవాఖాన వద్ద చిన్నారులకు ఆరోగ్య సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు వేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు. బిడ్డల ఆరోగ్యం కోసం ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ,ఎస్ సి సెల్ అధ్యక్షులు సంతోష్ కుమార్,యువనాయకులు భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 28



ఆదివారం వనపర్తి పట్టణ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సందర్శించి 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ఎంతో ముఖ్యమని అన్నారు. పోలియో చుక్కలు సురక్షితమైనవని, పిల్లల భవిష్యత్తును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బూత్‌లకు రాలేని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సమీప పోలియో కేంద్రానికి తమ చిన్నారులను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత వనపర్తి జిల్లా లక్ష్య సాధనకు ప్రజలందరూ ఆరోగ్య శాఖకు సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో చిన్నారుల జీవితాల్లో వెలుగులు సర్పంచి పాలకీ సురేష్

కోదాడ ,జూన్ 28 (మీడియా టుడే):



జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ద్వారకుంట గ్రామంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ పాల్గొని 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో చుక్కలపై ప్రజలకు అవగాహన కల్పించాలని 5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు వెల్లడించారు. పోలియో రహిత గ్రామంగా ద్వారకుంట గ్రామాన్ని తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని వారు గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు గ్రామంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్డెంట్ యాతాకుల మధుబాబు, ఎంఎల్ హెచ్ పీ స్వాతి, వార్డ్ నెంబర్ పాలడుగుల జాన్, బాలకృష్ణ లింగ సైదులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రాణాలను కాపాడండి సర్పంచ్ రోడ్డ.కృష్ణయ్య



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 28

వనపర్తి జిల్లా పాన్గల్ మండల్ మాధవ్ రావు పల్లి గ్రామంలో పోలియో చుక్కలు పాల్గొన్న సర్పంచ్ రొడ్డ కృష్ణయ్య ఉప సర్పంచ్ స్వాతి అంగన్వాడి టీచర్ రాధ వర్కర్ సరస్వతి గ్రామ ప్రజలు గోపాల్ గురవయ్య మన్నెం రోడ్డ గోపాల్ మండల శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు సర్ ప్రోగ్రాములు సర్పంచి రోడ్డ కృష్ణయ్య అంగన్వాడి టీచర్ రాధ గ్రామస్తులు పాల్గొన్నారు

# చిన్నారుల నిండు భవిష్యత్తుకు రెండు చుక్కలు

**పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



పునపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 28

జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్. (మాతా శిశు ఆరోగ్య కేంద్రం)లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 46 వేల మంది చిన్నారులకు 343 పోలియో బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించాం ఏదైనా కారణంతో బూత్‌ల వద్ద చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 5 సంవత్సరాల లోపు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన వారు తమ ప్రాంతంలోని ఆశా వర్కర్‌ను సంప్రదించి చిన్నారులకు వెంటనే పోలియో చుక్కలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో పల్స్ పోలియో వాలంటీర్లకు లెమన్ రైస్ ప్యాకెట్ల పంపిణీ

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం నగరంలోని సారథి నగర్ ప్రభుత్వ జూబ్లీపురా స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు పాల్గొని ఐదు సంవత్సరంలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించే కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న సుమారు 500 మంది పల్స్ పోలియో వాలంటీర్లకు మరియు సిబ్బందికి రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఉచితంగా లెమన్ రైస్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ వల్లభనేని రామారావు, సెక్రటరీ బి. సుధాకర్ రావు, ట్రెజరర్ పి. నాగేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సుధాకర్, భూషణ్‌రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌గా పసుమర్తి రంగారావు వ్యవహరించి, కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించారు.నిరంతరం సమాజ సేవలో ముందుండే ఖమ్మం రోటరీ క్లబ్, పోలియో నిర్మూలన కోసం శ్రమిస్తున్న వాలంటీర్ల సేవలను అభినందిస్తూ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి మరియు వాలంటీర్లకు లెమన్ రైస్ అందజేసిన రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సేవలను అభినందిస్తూ ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు వారి కార్యవర్గంనకు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఫలించిన ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి కృషి

**నూతన ఆర్డీవో, ఎమ్మార్వో ఆఫీసుల నిర్మాణానికి రూ. 263.25 కోట్ల నిధులు మంజూరు**



రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 28 :

అరకొర వసతులతో, అద్దె, శిథిలావస్థ భవనాల్లో కొనసాగుతున్న ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలకు సొంత ప్రభుత్వ భవనాలను నిర్మించాలన్న ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి నిరంతర కృషి ఎట్టకేలకు ఫలించింది. రాష్ట్రంలో నూతన కార్యాలయాల నిర్మాణానికి జీవో జారీ కావడం పట్ల ఆయన తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఈ సమస్యపై ఆయన శాసన మండలి సమావేశాల్లో గళమెత్తడంతో పాటు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వ్యక్తిగతంగా పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించారు. అద్దె భవనాల వల్ల ప్రజలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రికి వివరించగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా 10 ఆర్డీవో, 107 చోట్ల ఎమ్మార్వో ఆఫీస్ భవనాల నిర్మాణానికి రూ. 263.25 కోట్ల భారీ నిధులను మంజూరు చేస్తూ జీవో నెంబర్ 375ను విడుదల చేసింది.?ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్లు కేటాయించడం శుభపరిణామమని పేర్కొంటూ, తక్షణమే స్పందించి నిధులు కేటాయించిన రెవెన్యూ శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రభుత్వం కేవలం జీవోల విడుదలతోనే సరిపెట్టకుండా, ఈ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన కోరారు. అలాగే పనుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు.?ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో మంజూరైన 14 ఎమ్మార్వో ఆఫీస్ భవనాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన అన్ని కార్యాలయాల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా శ్రేయస్సు కోరి ప్రభుత్వం తీసుకునే ప్రతి సానుకూల నిర్ణయానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, అదే సమయంలో నిధుల మంజూరు ప్రక్రియలో గానీ, అమలులో గానీ జాప్యం జరిగితే ప్రజల తరపున ప్రశ్నిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. అంతకుముందు సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజం కోసం అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. 0-5 ఏండ్ల చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి, మెడికల్ ఆఫీసర్ నిర్మలా, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భూకంప బాధితుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు



కోదాడ, జూన్ 28 (మీడియా టుడే)-:

నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో వెనిజువెలాలో , ఆఫ్ఘనిస్తాన్ భూకంప బాధితుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ భూకంపాలు లక్షల మంది మరణించారని అనేకమంది శిధిలాలలో చిక్కుకొని ఉన్నారని రోడ్లమీద సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు ఇలాంటివారి సహాయం కొరకు దేవుడు వీరి కుటుంబాలను ఆదరించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలోనడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలువంటిపాక జానకి యేసయ్యా, కోటయ్య, జాన్ జగ్గు నాయక్,మోజస్, రాంబాబు,స్రవంతి,గురునాథ్, మేరమ్మ,జ్యోతి, స్టీఫెన్, కోటేశ్వరి, నిర్మల అరుణ, తదితరులు పాల్గొన్నారు

## 22వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

జగిత్యాల మీడియా టుడే- జూన్ 28



పల్స్ పోలియో సందర్భంగా 22వ వార్డులో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.22వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరవ లక్ష్మి స్వయంగా కార్యక్రమంలో పాల్గొని, ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు వేయించేలా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు సహకరించాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

**-ముదిగొండ పోలీస్ స్టేషన్ ఖమ్మం**

**రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసిన రూరల్ ఏసీపీ.**

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పోలీస్ స్టేషన్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం ముదిగొండ మండలం రాష్ట్ర సరిహద్దులోని మల్కాపురం క్రాస్ రోడ్డు గల చెక్ పోస్ట్ ను ముదిగొండ సిఐ మురళి తో కలసి రూరల్ ఏసీపీ తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలాని, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం రూరల్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పేర్కొన్నారు.

## "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భారతానికి ప్రతి ఒక్కరి బాధ్యత"

**0--5 ఏళ్ల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**

**ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ పిలుపు**



జగిత్యాల రూరల్ మీడియా టుడే- జూన్ 28

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జర్నలిస్ట్, ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ సూచించారు.పిల్లల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ఎన్ని పనులు ఉన్నా వాటిని పక్కన పెట్టి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని అన్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, తొలి రోజు పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. కాబట్టి ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సొంత నిధులతో 12 అడుగుల ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహం

**ఆల్విన్ కాలనీ చౌరస్తాలో భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**నేటి తరం యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి**

**నియోజకవర్గ వ్యాప్తంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఏర్పాటు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 28 :** నేటి తరం యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా శివాజీ మహారాజ్ మహనీయుడి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం జెపి కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న 12 అడుగుల చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశభక్తి, ధైర్యసాహసాలు, స్వరాజ్య స్థాపనకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ధర్మరక్షణ, ప్రజాపాలన, మహిళల గౌరవ పరిరక్షణ, పరిపాలనా దక్షతలో శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సొంత నిధులతో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పాటు చేస్తూ, ఆయన గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పే కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే మూడు నెలల్లోగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, శివాజీ అభిమానులు, యువకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విగ్రహ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 28** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించి పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల పట్టణంలోని మోతెవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం పోలియో నిర్మూలనలో చారిత్రాత్మక విజయాన్ని సాధించినప్పటికీ, ఆ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పోలియో రహిత జగిత్యాల జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, పోలియో బూత్‌లలో కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని తెలిపారు.చిన్నారుల ఆరోగ్య రక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వబోమన్నారు.పోలియో నివారణలో ప్రతి డోస్ ఎంతో విలువైనదని చెప్పారు. ప్రజలు అపోహలను నమ్మకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పోలియో చుక్కలు అత్యంత ప్రభావవంతమైన రక్షణ అని వివరించారు.ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అభినందించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రతి పోలియో బూత్ వద్ద అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుజాత, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు వేయించాలి: నీలం మధు ముదిరాజ్**



**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 28 :** దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్య భద్రతపైనే ఆధారపడి ఉంటుందని, ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తన స్వగ్రామం చిట్కుల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ, పోలియో మహమ్మారిని దేశం నుంచి పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహిస్తోందని గుర్తుచేశారు. తల్లిదండ్రులు ఎలాంటి అశ్రద్ధ లేదా అపోహలకు లోనుకాకుండా తమ పిల్లల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఒకప్పుడు దేశాన్ని పట్టిపీడించిన పోలియోను కేవలం నిరంతర చుక్కల మందు పంపిణీ ద్వారానే నియంత్రించగలిగామని, ఆ పట్టుదలను ఇలాగే కొనసాగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రభుత్వం నిర్వహించే ప్రతి పల్స్ పోలియో విడతలోనూ ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ మళ్లీ చుక్కలు వేయించడం సురక్షితమని, ఇది పిల్లల్లో రోగనిరోధక శక్తిని మరింత పటిష్టం చేస్తుందని ఆయన వివరించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య, ఆరోగ్య రంగాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ఒక్క రికార్డు కూడా మిస్ అవ్వకుండా వంద శాతం పోలియో చుక్కల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. ఎండలను, వానలను లెక్కచేయకుండా ప్రతి ఇంటికీ తిరుగుతూ వైద్య సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. అలాగే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మొబైల్ పోలియో కేంద్రాలను ప్రయాణాల్లో ఉన్నవారు సైతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి పల్లె, పట్టణాల్లోని చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు స్థానికంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# "రైతు ఆశీర్వాద "సభ ఏర్పాట్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఈనెల 30వ తేదీన చింతకాని మండలం జగన్నాధపురం గ్రామములో జరుగుతున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ రైతు ఆశీర్వాద సభకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో హాజరవుతున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఏర్పాట్లు ను క్షుణంగా పరిశీలిస్తున్నారు దాంతోపాటు రానున్న ఈ రెండు మూడు రోజుల్లో వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ తెలపటంతో ఈ ఆశీర్వాద సభకు వచ్చే రైతులుకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పార్కింగ్ ఇతర సౌకర్యాలపై మంత్రి తుమ్మల అధికారులు నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ ఆశీర్వాద సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల తో పాటు వైరా అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు రామ్మూర్తి నాయక్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తో పాటు రాష్ట్ర ఉమ్మడి ఖమ్మం కాంగ్రెస్ నాయకులు తో పాటు ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

# వెంకటాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న తహసిల్దార్ జి. దశరథ





**మీడియా టుడే వలిగొండ జూన్: 28** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం-వెంకటాపురం గ్రామంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రోజు ఉదయం 7.00 గం.లకు ద్రావిడ ప్రబంధ పారాయణం నిర్వహించ డమైనదని కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య (గ్రేడ్--×) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలలో వలిగొండ మండల తహశీల్దార్ దశరథ, గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మ యాదయ్య, వార్డ్ మెంబర్లు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు. తేది:29.06.2026 సోమవారం రోజు రాత్రి 8.30 ని.లకు "శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి" వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును. కావున భక్తులంతా విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించగలరని తెలిపారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఆశలత వైద్య చికిత్సకు రూ.60 వేల ఆర్థిక సాయం**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో మంజూరు**

**పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్**




**ఉప్పల్, జూన్ 28 (మీడియా టుడే ప్రతినిధి):** అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి శస్త్రచికిత్స చేయించుకున్న ఆశలతకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో మంజూరైన ఈ చెక్కును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తమ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల సమయంలో అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, వాసు ప్లంబర్, కృష్ణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐటీడీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**గిరిజన సంఘం పాడేరు డివిజన్ కార్యదర్శి మూడు గన్యానాయక్**



**నేలకొండపల్లి జూన్ 28 మీడియా టుడే** ఖమ్మం జిల్లాలో ఉన్న గిరిజనుల సౌకర్యార్థం ఖమ్మం పట్టణంలో ఐటిడిఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడు గన్యా నాయక్. ఆదివారం నేలకొండపల్లి లో ని శ్రీకర ఫంక్షన్ హాల్లో తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం భూక్యా నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా గన్యా నాయక్ మాట్లాడుతూ.రైతు భరోసా డబ్బులను అర్హులైన గిరిజన రైతులందరికీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గిరిజన రైతులందరికీ రెండు లక్షలు రుణమాఫీ చేయాలని పాలేరు నియోజకవర్గంలో భూభారతిలో సమస్యలు ఉన్న గిరిజన రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,నిరుపేద కూలీలందరికీ కూలి బందు 12 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు,పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలనువెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు భుక్య కృష్ణ,సంఘం సలహాదారులు సీనియర్ నాయకులు భుక్య కృష్ణ,డివిజన్ కమిటీ సభ్యులు హలవత్ నరసింహారావు,హలవత్‌రామీ, మంగతా,బాలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పనిసరి వేయించండి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్. జూన్28(మీడియా టుడే ప్రతినిధి):** చిన్నారుల భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలంటూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పిలుపునిచ్చారు. షాషాబ్ గుట్ట, లంబాడీ తాండా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో ఆయన చిన్నారులకు చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో ఒక ప్రమాదకర వ్యాధి అని, చిన్నారుల జీవితాన్ని శాశ్వతంగా దెబ్బతీసే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పోలియో చుక్కల ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు ముందుకు రావాలని, ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా వారికి సహకరించి ప్రతి ఒక్కరూ పోలియో నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు ఆయన లంబాడీ తాండా లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షబ్బీర్ అహ్మద్, సల్మాన్, డాక్టర్ రాఘవేందర్, నాయకులు రియాజ్, వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ప్రతి జీవితానికి రెండు చుక్కల పల్స్ పోలియో వాక్సిన్ ఎంతో ప్రయోజనం

**-సర్పంచ్, రాగ్యరి భగవంతు రెడ్డి**



**మహబూబ్‌నగర్. జూన్28(మీడియా టుడే):-** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రము లోని గ్రామ పంచాయతీకి ఆవరణలో పల్స్ పోలియో వ్యాక్సిన్ పంపిణీ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ భగవంత్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్స్ పోలియో వ్యాక్సిన్ పిల్లల ఆరోగ్యానికి ఎంతో అవసరం అన్నారు. ఈ వాక్సిన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రాణాత్మకమైన పోలియో వ్యాధి నుంచి వారిని రక్షించి. శాశ్వతం రోగనిరోధక శక్తిని వారి శరీరానికి అందిస్తుంది. అంతేగాక పక్షవాతానికి గురి చేసే పోలియో వైరస్ సోకకుండా అడ్డుకుంటుంది. ఇది రెండు చుక్కల వైరస్ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది అన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ వ్యాక్సిన్ పంపిణీ చేస్తుంది. ఈ కార్యక్రమను తల్లిదండ్రులు తమ పిల్లలకు వినియోగించుకోవాలి, వారి ఆరోగ్య పరిస్థితిలను మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్. గోపాల్ రెడ్డి, ప్రసాద్, రేణుక, డిప్యూటీ సర్పంచ్ గుమ్ముడాల చెన్నయ్య, ఆశా వర్కర్ చిట్లపల్లి శ్యామలమ్మ, నహిదాబేగం. వేపూరు చెన్నమ్మ. పార్టీ నాయకులు వెంకన్న గౌడ్, భీమయ్య. అంగన్వాడీ సిబ్బంది. పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాతాయి పండుగ



**నిర్మల్ : జామ్ జీబఅవ 28 మీడియా టుడే రిపోర్టర్ విలాస్** సారంగాపూర్ మండలం జామ్ గ్రామం లో తాతాయి పండుగను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారం కావడం తో గ్రామం లోని కుమ్మరు లు తాతాయి విగ్రహలను మట్టితో తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీధులగుండ ఊరేగింపు గా తీసుకువచ్చి తాతాయి నీ ఆలయం లో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఇలా చేయడం వలను వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వారి నమ్మకం. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు, విడిసి సభ్యులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారి ఆరోగ్యం మన అందరి బాధ్యత



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 28 :** బీరంగూడ డివిజన్ మల్లారెడ్డి కాలనీలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత భారతదేశాన్ని మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి రెండు చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి జూన్ 28**
**మీడియట్ టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని రాజారాంపేట గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే ముందు జాగ్రత్తగా పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఈరోజు దేశవ్యాప్తంగా పోలియో చుక్కలు వేస్తున్నారని ఆయన చెప్పారు. పోలియో చుక్కల వల్ల భవిష్యత్తులో పోలియో రాకుండా ఉంటుందని ఆయన చెప్పారు. చిన్నపిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు.రాష్ట్రవ్యాప్తంగా0-5 సంవత్సరంలోపు పిల్లలందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు తీసుకోవాలని తద్వారా చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు.అదేవిధంగా ఆదివారం ఉదయం ఉదయం8:00 గంటలకు చెరువు మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో నిర్మూలన కార్యక్రమం ఖమ్మం జిల్లా పల్స్ పోలియో ప్రత్యేక అధికారి డాక్టర్ అరుణ, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సన, మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య, మండల తహసిల్దార్ రాంప్రసాద్,చెరువు మాదారం గ్రామ పంచాయితీ సర్పంచ్ మారగానిఎల్లయ్య. సంయుక్తంగా మండల వ్యాప్త పోలియో చుక్కల కార్యక్రమమాన్నిప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఆరోగ్యం విస్తరణ అధికారి చంద్రశేఖర్ , సిహెచ్ఓ.శాంతిరాణి, ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు, ఫార్మసీ ఆఫీసర్ జ్యోత్స్న ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెరువు మాదారశీ పరిధిలో 0-5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు3046 మంది ఉన్నారనిఅందుకుగాను ఈరోజు2954 అందులో 97% మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించడం జరిగిందని. మిగిలిన వారిని 29, 30 తారీకులలో ప్రతిఇంటిని సందర్శించి పోలియో టీకాలు వేపించుకొని వారిని గుర్తించి 100%పూర్తి చేస్తామని శ్రావణ్ కుమార్ చెప్పారు.తద్వారా మండలాన్ని పోలియో రహిత మండలం గా తీర్చిదిద్దుతామని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. పాలకొండ విజయానంద రెడ్డికి ఘనంగా సన్మానం

**-మహబూబ్ నగర్‌కు గర్వకారణం- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

**మహబూబ్‌నగర్. జూన్28(మీడియా టుడే ప్రతినిధి):-**

మహబూబ్ నగర్ నగరంలోని రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డాక్టర్. పాలకొండ విజయానంద్ రెడ్డికి ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ రోగులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డు ఆయనకు లభించడం మహబూబ్ నగర్ జిల్లాకు గొప్ప గౌరవమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పేర్కొన్నారు. పాలమూరు రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, విజయానంద రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ వైద్య రంగంలో చూపుతున్న అంకితభావం, సేవా తపన విశేషమని కొనియాడారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న రోగులకు నూతన ఆశను నింపుతూ వేలాది మంది ప్రాణాలను కాపాడడంలో ఆయన చేసిన సేవలు అపారమని తెలిపారు. ఆయన వైద్య సేవలు కేవలం దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి వారికి పద్మశ్రీ పురస్కారం అందించడం ఎంతో గర్వకారణమని, మన మహబూబ్ నగర్ ప్రాంతానికే కాకుండా ప్రతి తెలుగు వారికి ఇది ఆనందదాయకమైన విషయమని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి ఈ స్థాయికి చేరుకోవడం మన యువతకు ప్రేరణగా నిలుస్తుందని, కృషి పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఆయన ఉదాహరణగా నిలిచారు అన్నారు. భవిష్యత్తులో కూడా




ఆయన మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించి, పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, రెడ్డి సేవా సంఘం సభ్యులు ఇంద్రసేనారెడ్డి, మల్లు నర్సింహారెడ్డి, మద్ది అనంత రెడ్డి, మద్ది యాదిరెడ్డి, శ్రీరామ ఇంజనీరింగ్ కంపెనీ అధినేత బెక్కెరి రామిరెడ్డి. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జె.రాంమోహన్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్ పేరుతో ఓట్ల దొంగలింపును అడ్డుకోండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు - దేశంకోసంత్యాగాలుచేసిందికమ్యూనిస్టులు**

**సిపిఎం పార్టీ సీనియర్ - నాయకులు పి.సోమయ్య**

**సిపిఎం పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సందర్భంగా.**




**నేలకొండపల్లిజూన్28 మీడియా టుడే ప్రతినిధి**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్) పేరుతో దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుందని, దాన్ని అడ్డుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.ఆదివారంస్థానిక శ్రీకర ఫంక్షన్ హాల్లో సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సభలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న నున్న నాగేశ్వరరావు క్లాసులను ప్రారంభిస్తూ.మాట్లాడుతూ, సామ్రాజ్యంవాద దేశాలు తమ స్వార్థం కోసంయుద్ధాలుచేస్తూ ప్రపంచవ్యాప్తంగా ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయని ఆయన అన్నారు.యుద్ధాల వలన అందరికీ నష్టమని శాంతి కావాలని ఆయన అన్నారు. దేశంలో మతోన్మాదరాజకీయాలు ప్రజల మధ్య చీలికలు పెడుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయుటలో రాష్ట్ర ప్రభుత్వ విఫలం చెందిందని, సంక్షేమ పథకాలు అర్హుల అందరికీ అందే వరకు గ్రామాల్లోపోరాటాల నిర్వహించాలని ఆయనపిలుపునిచ్చారు. మార్క్సిస్ట్ మూల సూత్రాలు భారతదేశానికి అన్వయింపు అనే రెండవ క్లాసునుపార్టీ రాష్ట్ర సీనియర్నాయకుడుపి సోమయ్య బోధించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశస్వతంత్రం కోసంప్రాణాలర్పించిన వారు కమ్యూనిస్టులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన దగ్గర్నుంచి అనేక నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల కోసం పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రజలకోసంనిస్వార్థంగా త్యాగాలు చేసింది సిపిఎం పార్టీ అని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శిబండి.రమేష్ మాట్లాడుతూఈ క్లాసులుమూడురోజుల పాటుజరుగుతాయని,ఈ క్లాసులకు డివిజన్ వ్యాప్తంగా మొదటిరోజు 250మంది హాజరైనవని,ఇంకా రెండు రోజులపాటుఈ క్లాసులు నిర్వహించబడతాయని ఆయన చెప్పారు.ఈ మూడు రోజుల క్లాసులకు ప్రిన్సిపల్ గాగుడవర్తి నాగేశ్వరరావువ్యవహరిస్తున్నారు.ఈ క్లాసులో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, ఊరడ సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను,మల్లెల సంవంతరావు,మండల కార్యదర్శులు కె.వి రెడ్డి,తోటకూర రాజు, వడ్లమూడి నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ నాయకులు పెండ్యాల సుమతి, బెల్లం లక్ష్మి, వేకినాటి మంగతాయారు,పగిడి కత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, శిలం గురుమూర్తి బిక్కసాని గంగాధర్, దాసరి మహేందర్,తుళ్లూరు నాగేశ్వరరావు,అంగీరేకుల నరసయ్య, పెరుమలపల్లి మోహన్ రావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు,భూక్యానాగేశ్వరరావు,నందిగామ కృష్ణ, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావునాయకులుతో పాటుగా మరో 250 మంది పాల్గొన్నారు.

# వెల్మజాల గ్రామంలో దివ్యాంగుల ఉద్యమ నేత హెలెన్ కేల్లర్ 146 వ జయంతి



**మీడియా టుడే యాదాద్రి**
**భువనగిరి జూన్ 28:**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామంలో దివ్యాంగుల ఉద్యమ నేత హెలెన్ కెల్లర్ 146 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్ ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై హెలెన్ కెల్లర్ ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు.ఆమె స్ఫూర్తితో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని కోరుచున్నానని,మహిళలు,పేదరికం సమస్యలపై హెలెన్ కెల్లర్ ముందుకు సాగారు,దివ్యాంగుల సంక్షేమానికి అడ్వైజర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమును ఆయన డిమాండ్ చేశారు.దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని విద్య ఉపాధి పునరావాసం జీవనోపాధి రంగాల్లో దివ్యాంగులకు విస్తృత అవకాశాలు కల్పించాలని,సమాజ అభివృద్ధిలో దివ్యాంగులను భాగస్వామ్యం చేయాలని కోరుతున్నాను,మహిళా సమాఖ్యలు ఆధ్వర్యంలో నైబర్హుడ్ సెంటర్ల ద్వారా పునరావాస కేంద్రాలు,దివ్యాంగ బాల బాలికలకు అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని అందించే సాధనాలు పంపిణీ చేయాలని కోరారు.

## మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కిచన్న లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు



**బాలాపూర్ మండల్ న్యూస్ జూన్ 28,**

ప్రజాసమస్యలపై బస్తీ బాటలో భాజప తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి గారు ఆధ్వర్యంలో వర్షకాలం వచ్చిన నేపథ్యంలో ప్రశాంతిహిల్స్ డివిజన్ 58 లో వున్నా లెనినునగర్ పరి సర ముప్పు ప్రాంతాలు, సీజన్ వ్యాధులు రాకుండ చూడాలని కాలనీలు పర్యటించి అధికారులకు వివరించిన సామిడి గోపాలరెడ్డి మరియు శానిస్టేషన్ ఐజు, అభినవ్ రాజు, గంగప్రసాద్ శాని స్టేషన్ ఇన్స్పెక్టర్, సూపెర్వైసర్లు మరియు పార్టీ నాయకులు కృష్ణా, లక్ష్మణచారి, వరికోపుల శివ, స్వామినాయక్ పాలుగోన్నారు

## తెలంగాణ రాష్ట్ర మదాసి కురువ / మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘల జేఏసీ ఏర్పాటు

**రాష్ట్ర కన్వీనర్ గా చిన్న మల్లయ్య**

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూన్ 28**



28-06-2026 మహబూబ్నగర్ టీఎన్జీవో భవన్లో జరిగిన సమావేశంలో నూతన జేఏసి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర కన్వీనర్ గాచిన్న మల్లయ్యరాష్ట్ర కో కన్వీనర్లుగా1. బంగారి పర్వతాలు,2. ఏమ్మె సంతోష్ 3. కురువ శ్రీనివాస్‌రాష్ట్ర కార్యవర్గ సభ్యులు1. బండారి శ్రీనివాస్2. కే బోరింగ్ శ్రీనివాస్ 3. తిక్కన్న 4. బింగి శివయ్య 5. కేకే నరసింహం 6. పి అశక్ 7. ఉషానప్ప 8. బాలరాజు9. దన్నాడ రాములు 10. పద్మ11. సుజాత 12. హరీష్ గౌరవ అధ్యక్షులు దిబ్బనగంటి రంగన్న గౌరవ సలహాదారులు పెద్ద మల్లయ్య వేణుగోపాల్ యాదయ్య డాక్టర్ హనుమంతు కేశ రామచంద్రయ్య లను నూతన జేఏసీగా ఏర్పాటు చేయడమైనదిఈ సందర్భంగా మాట్లాడుతూ... మదారి కురువ/మదాసి కురువ రాష్ట్ర జేఏసీ కమిటీ ఎన్నుకోవడం శుభకారం రాష్ట్ర మదారి కురువ/మదాసి కురువ కులస్తులకు అందరికీ తెలియజేయడం మేమనగా, మన కుల సర్టిఫికెట్ల సాధన కోసం, కులస్తులను విడిపోయి, కుల సర్టిఫికెట్ల సాధన కోసం కుల సంఘాలు గా ఏర్పడినాయి, అందుకుగాను, కులస్తులందరూఅన్ని సంఘాలు కలిసి, కుల సర్టిఫికెట్ సాధనని, కోసం ఉద్యమం ఉధృతం చేయాలనే ఉద్దేశంతో, సూచనలు సలహాలు ఇస్తున్నారు, కావున అందులో భాగంగా, రాష్ట్ర జేఏసీ ఏర్పాటు చేసుకొని, కుల సర్టిఫికెట్ల సాధన కోసం, కలిసికట్టుగా, మన లక్ష్యం మదాసి కురువ/మదారి కురువ ఎస్సీ సర్టిఫికెట్ సాధించే దిశగాకొనసాగించాలని, ఆలోచనతో, రాష్ట్ర జేఏసీ ఏర్పాటు చేయడమైనది మదారి కురువ/మాదాసి కురువ. కులస్తులందరి కి సూచనలు సలహాలు తెలియజేశారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అర్థిక సహాయం అందజేత

**మీడియా టుడే వలిగొండ జూన్ : 28**



యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలపరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కందుల రాజు కొద్ది రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే దశదినకర్మ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ నిలిపివేత**

**ఉదయం 10 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు దశలవారీగా అంతరాయం**

**వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి**

**ఉప్పల్, జూన్ 28 (మీడియా టుడే ప్రతినిధి):**

అత్యవసర నిర్వహణ పనుల కారణంగా సోమవారం (జూన్ 29) ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు చిల్కానగర్ ఏఈ/ఆపరేషన్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.సూర్య హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సూర్య హిల్స్, ఈడియా నగర్, న్యూ హేమా నగర్, హేమా నగర్, రాజశేఖర్ కాలనీ, నాలందా స్కూల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.ఆర్ఎన్ఎస్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సాయి నగర్, ఆర్ఎన్ఎస్ రాయల్ మెడోస్, ఆర్ఎన్ఎస్ డ్రీమ్ హోమ్స్, ఆర్ఎన్ఎస్ కాలనీ, ఆర్ఎన్ఎస్ ఫేజ్-3, పద్మావతి కాలనీ, అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీ, టెలిఫోన్ కాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, రాజలింగం కాలనీ ఫేజ్-1 ప్రాంతాలు ప్రభావితం కానున్నాయి.విద్యుత్ అంతరాయం వల్ల వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని కోరారు.0

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 105 వ జయంతి

**-తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య**

**అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఆధ్వర్యంలో**

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 28:**



ఆర్థిక సంస్కరణలకు ఆద్యులు బహుభాషా కోవిదులు భారతరత్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలుగు ప్రజలందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని,తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ పరిధిలోని అల్కాపురి కాలనీలోని పీవీ నరసింహారావు విగ్రహానికి ఆయన 105 వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెటర్నరీ యూనివర్సిటీకి పివి పేరు పెట్టడం నెక్లెస్ రోడ్డుకి పివి మార్గ్ అని ఆయన పేరు పెట్టడం అభినందించదగ్గ విషయమని అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు పేరున ఏదైనా ఒక జిల్లాను పీవీ నరసింహారావు జిల్లా గా ప్రకటించాలని పీవీ నరసింహారావు అజరామర కీర్తిని చాటి చెప్పే విధంగా వారి ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు ప్రచార కార్యదర్శి కూడా జయరాం, నరసింహారావు, మామిడాల మధుకర్ రావు,సీనియర్ జర్నలిస్ట్ అక్కినేపల్లి పురుషోత్తమరావు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఏపించాలి

**ఆరోగ్యవంతమైన భారతానికి ప్రతి ఒక్కరి బాధ్యత"**

**సర్పంచ్ మండవ వెంకటాద్రి**



**మునగాల జూన్ 28 (మీడియా టుడే)-:**

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలనిసర్పంచ్ మండ వెంకటాద్రి పిలుపునిచ్చారు.పిల్లల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ఎన్ని పనులు ఉన్నా వాటిని పక్కన పెట్టి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని అన్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, తొలి రోజు పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. కాబట్టి ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

**- సర్పంచ్ జ్యోతి మహేష్**

**జగదేవ్ పూర్ :జూన్ 28,**
**(మీడియా టుడే)**



జగదేవ్‌పూర్ మండలం కొత్తపేట గ్రామంలో పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జ్యోతి మహేష్ ఆధ్వర్యంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "మీ పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు రెండు చుక్కల పోలియో మందు ఎంతో కీలకం. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి" అని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కస్తూరి మాధవి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి**



:జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల (బాలుర) పాఠశాల-2ను ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. పాఠశాలలో వంటగదిని, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించి ఆహార తయారీ నాణ్యత, పరిశుభ్రత మరియు నిర్వహణ తీరును సమీక్షించారు. అలాగే, వసతి, ఆహారం, పారిశుధ్యం మరియు ఇతర సౌకర్యాల గురించి విద్యార్థుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ .ఖయ్యూశీ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన అఖిలభారత రైతు కూలి సంఘం (ఏ ఐ కె ఎం ఎస్ ) ఖమ్మం జిల్లా 10వ మహాసభ

**మహాసభను ప్రారంభ ఉపన్యాసం చేసి మాట్లాడుతున్న**

**రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు**

**-రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేసిన కేంద్ర ప్రభుత్వం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** అఖిలభారత రైతు కూలి సంఘం ఏ ఐ కె ఎం ఎస్ ) ఖమ్మం జిల్లా 10వమహాసభలురఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో జరిగాయి ముందుగాను సంఘం జిల్లా అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి రిజర్వేషన్ అనంతరం కామ్రేడ్ పొట్లపల్లి శ్రీశైలం హాల్లో అమరవీరులకు సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలను రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. వారు మాట్లాడుతూ రైతాంగం, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, సాగు ఖర్చులు పెరగడం, పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలు లేకపోవడం, రుణభారం పెరగడం వల్ల రైతులు సంక్షోభంలోకి నెట్టబడ్డారని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రైతు పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు మద్దతు ధర సాధన కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలు రైతాంగానికి అనుకూలంగా లేవని, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, రైతులు--కూలీల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకత్వం మసూరి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ రాజేంద్ర ప్రసాద్,కాసిం, గిరి కలకొండ సురేష్ వీరస్వామి అచ్చ ఉప్పలయ్య అప్పారావు పాముల మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**భైంసా జూన్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం బాసర ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇటీవల జరిగిన దొంగతనం ఘటనపై దేవస్థానం అధికారులు, పోలీసు అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఘటనపై దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆలయంలో భద్రతను మరింత బలోపేతం చేసి, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.భైంసా పట్టణం కేంద్రంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులందరికీ పారదర్శకంగా ఇళ్లను కేటాయిస్తున్నామని, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. వారి వెంట ఎమ్మెల్యే రామారావు పటేల్. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా. ఆదిలాబాద్ జిల్లా పార్లమెంటు సభ్యులు గోడం నగేష్. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి. భోంస్లే నారాయణరావు పటేల్. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనంతరావు పటేల్.స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**9వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ అశోక్**



**మీడియా టుడే షాద్నగర్ 28 జూన్**
5ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిచిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్రంగారెడ్డి జిల్లా షాద్నగర్,పోలియో మహమ్మారి బారిన పడకుండా చిన్నారులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పోలియో చుక్కలు వేయించేలా చూడాలని షాద్నగర్ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ అశోక్ అన్నారు. ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా షాద్నగర్ మున్సిపాలిటీలోని 9వ వార్డు హనుమాన్ దేవాలయం వెనుక,సెంట్ మేరీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశం పోలియో రహితంగా ఉండాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందాలని,తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు స్థానికులు పాల్గొన్నారు..

## మంగాపురంతండలో ప్రధాని మోడీ'మన్కీబాత్'కార్యక్రమం

**పాల్గొన్న పాలేరుఇన్చార్జ్ నున్నా రవికుమార్**



**నేలకొండపల్లిజూన్28 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లిమండల పరిధిలోని మంగాపురం తండ గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 'మాన్ కీ బాత్' (మనసులో మాట)135వ భాగాన్నిస్థానిక ప్రజలతో కలిసిబీజేపీనాయకులు వీక్షించారు.నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారంకార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగానిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్. ఆయనతో పాటు జిల్లా సీనియర్ నాయకుడు వేల్పుల సుధాకర్. బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కో కన్వీనర్ ఈశ్వర ప్రగడ రామారావు. కందర బోయిన గోపి. సురేష్.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధాని ప్రసంగాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ప్రజలను చైతన్యపరుసూ_,సమాజంలోనివినూత్నఆవిష్కరణలనుసామాన్యులవిజయగాథలనుప్రపం చానికి పరిచయం చేయడంలో ప్రధాని నరేంద్ర మోడీ'మన్ కీ బాత్'కార్యక్రమంఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని కొనియాడారు.మారుమూల గ్రామాల్లో,తండాల్లో సైతం ప్రజలు ఈ కార్యక్రమం పట్ల ఎంతో ఆసక్తి చూపుతున్నారనివారు ఏర్కొన్నారు.ఈకార్యక్రమంలోమండల,గ్రామ స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మంగాపురం తండా ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాని మోడీ గారి సందేశాన్ని విన్నారు.

# చిరుత సంచారంతో గ్రామస్తుల్లో ఆందోళన

**అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సూచన - సర్పంచ్ దాసరి రమేష్ సూచన**



**వరంగల్ జిల్లా బ్యూరో , జూన్ 28, మీడియా టుడే.**
ఖానాపురం మండల కేంద్రం పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ అధికారులు, ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.చిరుత పులి సంచరించినట్లు అనుమానిస్తున్న ప్రాంతంలో తడి మట్టిపై స్పష్టమైన అడుగుజాడలను అటవీ శాఖ సిబ్బంది గుర్తించారు. అనంతరం వాటిని టేప్‌తో కొలిచి నమోదు చేసి, తదుపరి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, "మన భద్రత మన చేతుల్లోనే ఉంది. ఎవరూ భయాందోళనలకు గురికావద్దు. అయితే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అటవీ శాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి" అని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు ఒంటరిగా పొలాలు, అడవి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం 6 గంటల తర్వాత అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని, వెళ్లాల్సి వస్తే టార్చ్‌లైట్, కర్ర వెంట తీసుకెళ్లాలని తెలిపారు. పశువులు, గొర్రెలు, మేకలను సురక్షిత ప్రాంతాల్లో ఉంచి, పశువుల కొట్టాల వద్ద లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిరుత పులి కనిపించినట్లయితే దాని దగ్గరకు వెళ్లకుండా వెంటనే 100కు డయల్ చేయడం లేదా స్థానిక పోలీసు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే అటవీ శాఖ అధికారులతో మాట్లాడిన సర్పంచ్ దాసరి రమేష్, గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా గస్తీని మరింత ముమ్మరం చేయాలని, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి చిరుత కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# అహింసాయుత మహాకరుణ శాఖాహార ర్యాలీ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 28 :**
ఆదివారం బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం పురానిపేట్ గ్రామంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ రాజుభాయి, మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అహింసాయుత మహాకరుణ శాకాహార ర్యాలీ, ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహ పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. అహింసాయుత మహాకరుణ శాఖాహార ర్యాలీ పురానిపేట్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మానవుల ఆహారం శాఖాహారమని ముక్తికి మార్గం శాఖాహారమని శక్తికి మార్గం శాఖాహారమని ఏ జీవిని చంపరాదని మానవుల ఆహారం శాఖాహారం మాత్రమే భుజించాలని జీవహింస మహా పాపమని నినాదాలు చేస్తూ శాకాహార ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ జ్ఞానదాతగా విచ్చేసిన మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు దామోదర మహాస్వామి చేతుల మీదుగా శ్రీ లక్ష్మీనరసింహ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభించడం జరిగింది. హిమాలయ యోగి సంతు సదానందగిరి మహారాజు మాట్లాడుతూ మానవులందరూ శాఖాహారం భుజించి ధ్యానం చేసే జ్ఞానం పొందాలన్నారు. ఆత్మీయ విశిష్ట అతితిగా హాజరైన మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఎంతో అద్భుతంగా ధ్యానజ్ఞాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. మరో ఆత్మీయ అతిథి పి.ఎస్.ఎస్.ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఎంతో మంది పిరమిడ్లు నిర్మించి ధ్యానం చేస్తూ ఆనందంగా జీవిస్తున్నారు. ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి ధ్యాన మందిర నిర్మాణ కర్త రాజుభాయి కుటుంబ సభ్యులు, పి.ఎస్.ఎస్.ఏం నిజామాబాద్ జిల్లా సభ్యులు బొడ్డు దయానంద్, అమరవాజి శ్రీనివాస్, మైలారం రాజు, మల్లారం సాయినాథ్, ఆర్మూర్ రాజు, దీకొండ శ్రీనివాస్, నాగంపేట శ్రీనివాస్,400 మంది ధ్యాన బంధువులు పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ నిర్వాహకులు అన్నప్రసాదాలు అందించారు.



## మెట్ట పంటల వైపు అడుగులు వేయడమే ప్రస్తుత తరుణంలో అన్నదాతలకు శ్రీరామరక్ష

**-ఎడ్ల నరేష్ విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు**


**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 28:**
యాదాద్రి భువనగిరి వాతావరణ మార్పులను తట్టుకునే మెట్ట పంటల సాగుతూనే రైతులకు భరోసా సకాలంలో వర్షాలు రాక,ప్రకృతి సహకరించక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతాంగం సాంప్రదాయ పంటల కంటే వాతావరణ మార్పులను తట్టుకునే మెట్ట పంటల సాగు వైపు దృష్టి సారించాలని సాయి చైతన్య స్కూల్ వెనకాల తన భూమిలో కంది గింజలు నాటుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎడ్ల నరేష్ మాట్లాడుతూ క్రింది ముఖ్యమైన అంశాలను పంచుకున్నారు:తక్కువ నీటితో సురక్షితమైన దిగుబడి వర్షాలు ముఖం చాటేసినా, భూగర్భ జలాలు అడుగంటినా జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు వంటి చిరుధాన్యాలు మరియు కందులు, పెసర్లు,మినుములు వంటి పప్పుధాన్యాలు తక్కువ నీటితోనే తట్టుకుని నిలబడతాయని తెలిపారు.పెట్టుబడి భారం తగ్గింపు ఎక్కువ పెట్టుబడితో కూడిన వరి లాంటి పంటల జోలికి వెళ్లి నష్టపోవడం కంటే, తక్కువ పెట్టుబడి



మరియు తక్కువ కూలీల ఖర్చుతో కూడిన మెట్ట పంటలను ఎంచుకోవడం రైతులకు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు.భూసార రక్షణ పప్పుధాన్యాల పంటల వల్ల నేలలో నైట్రోజన్ శాతం పెరిగి భూమి నిస్సారమవకుండా కాపాడబడుతుందని, ఇది తర్వాతి పంటలకు కూడా ఎంతో మేలు చేస్తుందని వివరించారు.విద్యార్థి లోకం మద్దతురైతు కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులుగా తాము ఎల్లప్పుడూ అన్నదాతకు అండగా ఉంటామని, వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకుని మెట్ట పంటల సాగు ద్వారా లాభాలు అర్జించాలని ఆకాంక్షించారు.కాలం కలిసిరాకపోయినా నేలను నమ్ముకున్న రైతు ఎన్నడూ ఓడిపోడు ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను మార్చుకుని,మెట్ట పంటల వైపు అడుగులు వేయడమే ప్రస్తుత తరుణంలో మన అన్నదాతలకు శ్రీరామరక్ష.

## నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు SIR కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే జయవీర్ కుందూరు

**హాలియా టౌన్, నల్గొండ జిల్లా.మీడియా టుడే**



నాగార్జునసాగర్ లోని,హాలియా పట్టణ కేంద్రంలో,కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణం నందు అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, చీూఖ× నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,పట్టణ నాయకులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ వైస్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు లతో కలిసి ూ×= (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మరియు ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమానికి సమావేశంలో ప్రతి గ్రామంలోనూ,తండాలలో, మండలలో,పట్టణాలలో,దీూశీ(బూతు లెవెల్ ఆఫీసర్స్) ను,దీూ్ూ (బూతు లెవెల్ ఏజెంట్స్) లు అనుసంధానం చేసుకుంటూ ప్రతి ఇంటింటికి సర్వే చేసే తీరును,చనిపోయిన ఓటర్ల వారి పేర్లు తొలగించడం,చిరునామాలలో తప్పులు సరి చేయడం,18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ ఓటు హక్కును కల్పించి, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విలువైన సలహాలు,పలు సూచనలు చేసిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.

## హాలియా ఆర్టీసీ బస్టాండ్ లో పోలియో చుక్కల కార్యక్రమం



**హాలియా టౌన్, నల్లగొండ జిల్లా. మీడియా టుడే**
హాలియా మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండ్ లో చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి.చైర్మన్ గారు మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలోని ఐదు సంవత్సరాల చిన్నపిల్లలకు తప్పకుండా ప్రతి తల్లిదండ్రి పోలియో చుక్కలు వేయించండి మీ పిల్లలను పోలియో బారి నుండి రక్షించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయగలరని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు,9 వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,5 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్,కో ఆప్షన్ సభ్యులు ఎండి రషీద్,ఏఎన్ఎం .స్వాతి, నాగరాజు,పద్మ,మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిది**



:మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ బస్టాండ్ ప్రాంగణంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసే "పల్స్ పోలియో" కార్యక్రమాన్ని ఆదివారం నగర పాలక సంస్థ మేయర్ శ్రీమతి గుమ్మల మమత శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ.శ్రీనివాసులు, ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పిల్లల ఉజ్వలమైన మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. "రెండు చుక్కల జీవం -- పిల్లల జీవితానికి శ్రీరామరక్ష" అని పేర్కొంటూ, 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి ఈ ఉచిత పోలియో చుక్కలను వేయించి, మన దేశాన్ని పోలియో రహిత భారతంగా మార్చడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని, విజయవంతంగా చుక్కల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## పోలియో మహమ్మారిని నిర్మూలించాలి

**సర్పంచి మందుల నాగయ్య**

**కోదాడ, జూన్ 28: (మీడియా టుడే)-:**



పోలియో మహమ్మారిని గ్రామంలో నిర్మూలిం చాలని సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచి మందుల నాగయ్య పాల్గొని చిన్నారికి పోలియో డ్రాప్స్ వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని దీని ద్వారా పోలియో వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. గుడిబండ గ్రామాన్ని పోలియో రైతు గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు తప్పకుండా వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ఇర్ల జయసింహా రెడ్డి, వార్డు మెంబెర్ ఖాజా, డాక్టర్ నాగూర్ బీ, ఏఎన్ఎం చంద్రకళ, ఇందిరా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**పోలియోపై నిరంతరంగా పోరాటం**

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం తేదీ:28-06-2026 రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సున్న నుంచి ఐదు సంవత్సరాల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా 2 పోలీయో చుక్కలు వేయించాలి అని అన్నారు.ఆరోగ్య వంతులైన భారత నిర్మాణానికి మనమంతా భాగస్వాములు అవుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఆశాకార్యకర్త రాచమల్ల రజిత,చిన్నారులతో వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారం, జూన్ 29, 2026

# రాయికల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**రాయికల్-మీడియా టుడే-జూన్ 28:**



రాయికల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని పదో వార్డు మార్కెట్ వాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ సంఘం కమాన్ ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని...మాదిగ కుంటను కొంతమంది చట్టంలో లొసుగులను ఆసరాగా చేసుకుని దోమల కుంటగా మార్చుతున్నారని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు... అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్యను అంబేద్కర్ సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మచ్చ గంగలక్ష్మి, పల్లికొండ గంగాధర్, కాటిపెల్లి గంగారెడ్డి, మోర హన్మండ్లు, ఏనుగు మల్లారెడ్డి, మారంపెల్లి రాణి, గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు, లింగంపల్లి సుభాష్, మారంపల్లి లక్ష్మీనర్సయ్య, దోనకంటి రాజేందర్, లింగంపల్లి భూమయ్య, గంగాధర్, హనుమాన్లు, లింగంపల్లి సురేష్, అల్లే పురుషోత్తం, మచ్చ శేఖర్, బాపురపు నర్సయ్య, కోల శ్రీనివాస్, మ్యాకల కాంతారావు, మహేందర్ బాబు, మోహన్ రెడ్డి, మోహన్, అచ్యుత్ రావు, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, సురేష్, భీమన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న పివి నరసింహారావు జయంతి

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు బహుభాషా కోవిదుడు, తెలంగాణ ముద్దుబిడ్డభారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్.

# పోలీయో 2 చుక్కలు వేసి ప్రారంభించిన సర్పంచులు

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి,పల్లెపహాడు గ్రామాల్లో పంచాయతీ పరిధిలో సర్పంచులు కొంగరి యాదగిరి, సుంకరి మంజుల పరుశురాములుల సమక్షంలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు బాల బాలికలకు పోలియో చుక్కలు వేయించడం జరిగింది. చిన్నారుల తల్లితండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అని సర్పంచులు యాదగిరి, మంజులలు ఆయాగ్రామాల ప్రజలకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గ్రామ పంచాయతీ పాలక వర్గం,వైద్య ఆరోగ్య సిబ్బంది,గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో పిల్లాపాపలతో దుర్గమ్మ పండుగను జరుపుకోవాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మరియు పట్టణ కేంద్రంలోని శ్రీకనకదుర్గమ్మ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పిల్లాపాపలతో దుర్గమ్మ పండుగను జరుపుకోవాలని కోరారు. ఆలేరులో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏంఎ ఇజాజ్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్ పోలీయో కార్యక్రమంలో పాల్గొన్న పారాలీగల్ వాలంటిర్

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నీడ్స్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షులు మరియు పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలకు పోలీయో చుక్కలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీస్ ధనలక్ష్మి చందర్ గౌడ్,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, ఏఎన్ఎం మమత,ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ ,సరిత ,పిల్లలు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపురం పోలియో రహిత గ్రామగా తీర్చిదిద్దుదాం- కర్రె చంద్రశేఖర్

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా శయాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ పంచాయితీ ఆవరణంలో పోలియో దినం సందర్భంగా జూన్ 28 ఆదివారం రోజు గనుక పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి మల్లాపురం గ్రామంలో ఉన్న బీసీ కాలనీ మరియు ఎస్సీ కాలనీ పిట్టల గూడెంలో ప్రతి కుటుంబంలో 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమం గ్రామ వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, కళ్లెం కనకరాజ మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఈ పోలియో చుక్కలు వేయడం ద్వారా ముందు ముందు ఎలాంటి అనారోగ్య సమస్యల రాకుండా ఉండడానికి ప్రతి పిల్లవాడికి వారి తల్లిదండ్రులు ఈ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరడం జరిగింది మరియు మల్లాపురంలో ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ మూల్యాంక మరియు ఏఎన్ఎం సునీత, ఆశకార్యకర్తలు ఒగ్గు సిద్ధమ్మ, నిమ్మల రేణుక,తంగళ్ళపల్లి అండాలు, వారు చేస్తున్న సేవలను గ్రామస్తులు చాలా ఉపయోగించుకుంటున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పిట్టల కనకరాజు, చిక్కుడు కిష్టమ్మ వారి పిల్లలు శిఖ ప్రియాన్సీ, కర్రె భూషోల ఐయాన్ వియన్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజలను చల్లంగా చూడు దుర్గమ్మ తల్లి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



ఆలేరు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించే విధంగా చల్లంగా చూడమని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వేడుకున్నారు. ఆలేరులోని 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీర్థ ప్రసాదం స్వీకరించి ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ అమ్మవారికి గణపతి పూజ నిత్య పారాయణం, హోమం, శ్రీ మల్లికార్జున స్వామి కనకదుర్గమ్మ దేవికి కళ్యాణం నిర్వహించడం, మహిళలంతా బోనాలు సమర్పించడం, మొక్కులు చెల్లించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత భావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఆదివారం కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఘనంగా పండుగ నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రజలందరికీ దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బిజన బాలమణి భాస్కర్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాస్, పట్టణ అధ్యక్షులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు జట్ట నీరజ సిద్దులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్ , మరియమ్మ మార్క్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పనకబండ గ్రామంలో పోలీయో చుక్కలు

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో ఆదివారం రోజు గ్రామ పంచాయతీ వద్ద పల్స్ పోలియో చుక్కలను 0-5 చిన్నారులకు 2 చుక్కలను గ్రామ సర్పంచ్ లోతకుంట రేణుక అనిల్ మరియు ఉప సర్పంచ్ రాధారపు మల్లేష్ పిల్లలకు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆశాకార్యకర్త,గ్రామ పంచాయతీ సిబ్బంది, చిన్నారులతో వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన**

**సర్పంచ్ సంతోష శ్రీనివాస్**

**మీడియా టుడే,జూన్ 28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను కచ్చితంగా వేయించుకోవాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆశకార్యకర్త బింగి అరుణ, అంగన్వాడీ టీచర్ వరిగంటి ఊర్మిళ,సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, షేక్ అహ్మద్,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డులో ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే

**బిఎల్ఓలకు స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలి**

**రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు**

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు భువనగిరి నియోజక వర్గంలోని భువనగిరి మున్సిపాల్ పరిధిలోని వివిధ వార్డులలో బూత్ నెంబర్ 68 సంజీవ్ నగర్ హన్మన్ వాడ బూత్ నెంబర్ 66 , మెయిన్ రోడ్ ఖిలా నగర్ 49 , 50 రాయగిరి బూత్ 76 బూత్ లలో సర్ (ఎస్ఐఆర్)ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓ అధికారి ఇంటింటికి తిరిగి అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా బిఎల్ఏ ఢ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలతో భాగస్వామ్యమై ప్రస్తుతం ఉన్న ఓటర్లను తొలగించకుండా చనిపోయిన వారి ఓటర్లను మాత్రమే తొలగిస్తున్నమని సమాచార ఫారంను ఏ విధంగా నింపాలో వార్డు ప్రజలకు తెలియడం జరిగిందని అన్నారు. మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా మాకు ఫోన్ చేయండి. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున అందుబాటులో ఉంటాం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటు నమోదు చేసుకోవాలి. ఓటు హక్కు కొరకు ఫామ్ 6 వినియోగించుకోవాలి స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీ యుద్దీన్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ , జిల్లా కార్యదర్శి మహమ్మద్ వాజిత్ , పట్టణ అధ్యక్షులు ప్రకాష్ , పెంట బాలరాజు , వల్లాల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# శారాజీపేటలో పల్స్ పోలీయో చుక్కల కార్యక్రమం

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**






యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం శారాజీపేట గ్రామంలో ఆదివారం రోజు పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన గ్రామ సర్పంచ్ కంతి మధు . ఈ కార్యక్రమంలో 5 సమస్తరాల లోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి మరో ముందు అడుగు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ సిబ్బందికి మరియు సహకరించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు "ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బంగారం బాట."అని సర్పంచ్ కంతి మధు అన్నారు.

# వెల్మజాలలో దివ్యాంగుల ఉద్యమ నేత హెలెన్ కేల్లర్ 146వ జయంతి

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో దివ్యాంగుల ఉద్యమ నేత హెలెన్ కేల్లర్ 146వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజు వికాలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్ ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై హెలెన్ కెల్లర్ ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని కోరుచున్నానని తెలిపారు. మహిళలు, పేదరికం సమస్యలపై హెలెన్ కెల్లర్ ముందుకు సాగారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమానికి అడ్వైజర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని విద్య ఉపాధి పునరావాసం జీవనోపాధి రంగాల్లో దివ్యాంగులకు విస్తృత అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. సమాజ అభివృద్ధిలో దివ్యాంగులను భాగస్వామ్యం చేయాలని కోరారు మరియు మహిళా సమాఖ్యలు ఆధ్వర్యంలో నైబర్హుడ్ సెంటర్ల ద్వారా పునరావాస కేంద్రాలు ,దివ్యాంగ బాల బాలికలకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మవిశ్వాసాన్ని అందించే సాధనాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి నుండి రక్షించాలి

**పల్స్ పోలియో చుక్కలు వేయించడం మన బాధ్యత**

**- పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దండి"**

**0నుండి5సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి**

**పోలియో బారిన పడకుండా కాపాడండి"**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి**
**మీడియా టుడే జూన్ 28:**

0నుండి5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి,పోలియోవ్యాధి నుండి రక్షించాలనిజిల్లాకలెక్టర్ రాహుల్ శర్మపేర్కొన్నారు. ఈనెల28 వతేదీఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ చిన్నారులను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాల్సిందిగా ఆయన సూచించారు.పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి చిన్నారికి చుక్కలు వేయడం అత్యంత కీలకమని, ఎవరూ మినహాయింపు కాకుండా చూడాలని ఆయన తెలిపారు. అందువల్ల జిల్లా ప్రజలు ఈ కార్యక్రమంలోచురుకుగా పాల్గొని చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**- 92వేల126 మంది చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేషము.**

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్**

**నిర్మల్ జూన్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలకు ప్రత్యేక పోలియో బూత్‌లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 92వేల126 మంది చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించినట్లు వెల్లడించారు.జిల్లాలో మొత్తం లక్ష్యంగా నిర్ణయించిన ఐదేళ్లలోపు పిల్లల్లో అత్యధిక మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని, మిగిలిన పిల్లలకు ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేయించే కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా వైద్యాధికారి తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

# నల్లగొండ జిల్లా కనగల్ మండలానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు

**కనగల్ మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే**




నల్గొండ జిల్లాలోని,కనగల్ మండలంలో ఏఎంసి మార్కెట్ యార్డులో నావీ (హైబ్రిడ్ యాన్యుటి మోడ్) రోడ్ల పైలాన్ ప్రాజెక్టును ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు,శాసనమండలి చైర్మన్,ఉపముఖ్యమంత్రి వర్యులు,రాష్ట్ర మంత్రివర్యులు,శాసనమండలి సభ్యులు మరియు శాసనసభ్యులతో పాటు కలిసి హాజరైన నల్గొండ పార్లమెంటు సభ్యులు గౌరవ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి గారు మరియు నాగార్జునసాగర్ శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.

## పిట్లం మండలంలో 91 శాతం పోలియో చుక్కల పంపిణీ పూర్తి

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూన్ 28:**

పిట్లం మండలంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. మండలంలో మొత్తం 4,526 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంగా ఉండగా, ఆదివారం ఒక్కరోజే 4,157 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించి 91 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు. మిగిలిన చిన్నారులకు సోమవారం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని వైద్యశాఖ అధికారులు డా. అర్జున్ మరియు డా. పూజ తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక బృందాలతో ఇంటింటికి వెళ్లి కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు యశోద, శాంతిశ్రీ, పర్యవేక్షకుడు భూమయ్య, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొని పోలియో చుక్కల పంపిణీని విజయవంతంగా నిర్వహించారు. 0

## పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్

**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రం మరియు మున్సిపాలిటీ పట్టణంలో ఆదివారం రోజు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్. అనంతరం వారు మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించండీ అన్నారు. 2చుక్కలు మందుతో చిన్నారులు భవిష్యత్తుకు భరోసాను ఇచ్చిన వారిమీ అవుతామని అన్నారు. పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం సమీపంలోని పోలియో కేంద్రానికి వెళ్లి మీ పిల్లలకు 2చుక్కలు పోలియో తప్పకుండా వేయించండీ అన్నారు. ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను వినియోగించుకోవాలని మున్సిపాలిటీ ప్రజలకు ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

## పోలియో రహిత సమాజం మన లక్ష్యం

**పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తుకు తొలి అడుగు**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక సర్పంచి బలుసుపాటి జయరాజు, వైద్యాధికారి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అత్యవసరమని తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో మీ పిల్లల్ని తప్పనిసరిగా తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయవలసిందిగా వారువిజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి వేమిరెడ్డి రామిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది హెచ్ ఓ భాస్కరరావు, సిహెచ్ఓ కాంతమ్మ, ఫార్మసీస్ ఆఫీసర్ అమృత్ కుమార్, లంకా కొండయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జన్మదినం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర జూన్ 28**



శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఫౌండర్ ఉ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేద పండితులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. వీరికి శ్రేయోభిలాషులు, పలువురు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, జూన్28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గోపాలపూర్ గ్రామం ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ సాయి యశోద కుమార్తె కుమారుని వస్త్రా అలంకరణ కార్యక్రమంలో పాల్గొని అక్షిత మావ్యశ్రీ, అభిరామ్ లను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, వీరివెంటా మండలం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ల వెంబడి లారీల పార్కింగ్ తీవ్ర ఇబ్బందులతో ఊటూరు గ్రామ ప్రజలు

**పరిమితికి మించి వాగులో లోతు ఇస్తున్న పట్టించుకోని అధికారులు.**

**-నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న అధికార యంత్రాంగం**

మానకొండూర్, జూన్ 28: (మీడియా టుడే.)

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలోని ఇసుక రీచూలు నడుస్తున్నాయి. కానీ వాటికి లారీల పార్కింగ్ స్థలం లేక ఊటూరు మరియు పచ్చునూరు ఆర్ అండ్ బి రోడ్డు కు ఇరువైపులా లారీలను పార్కింగ్ చేయడం చేత గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఊటూరు నుండి కరీంనగర్ కు బ్రతుకు కోసం ద్విచక్ర వాహనాల పైన వెళ్లి వారికి కూడా ఇబ్బంది అవుతుంది. బడి బస్సులో విద్యార్థులకు కూడా, అలాగే కరీంనగర్ నుండి ఊటూరుకు టీఎస్ఆర్టీసీ బస్సు వచ్చే సమయంలో కూడా లారీలు రోడ్డు పై పార్కింగ్ చేయడం చేత ప్రయాణికులు చాలా ఇబ్బంది అవుతుందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. దీనితో మూడు కిలోమీటర్ల ముందే పచ్చునూర్ లో బస్సును ఆపి ప్రయాణికులను దించడం చేత ప్రయాణికులు నడుచుకుంటూ వెళ్లడం వళ్ళ . అసలే వర్షాకాలం రోడ్డుకు ఇరువైపులా ఎండిన చెట్లు గాడుపుతో తీవ్ర ఇబ్బందులతో బిక్కు బిక్కు మంటు గమ్యస్థానం చేరుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక క్వారీలో యజమానులు పర్మిషన్ గోరంతా తీసేది కొండంతగా, అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు .దీని పై తక్షణమే సంబంధిత శాఖ అధికారులు , ప్రజా ప్రతినిధులు చర్య తీసుకొని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## సోషల్ మీడియాలో అవాస్తవాలు వ్యాప్తి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**.మంచిర్యాల అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ**



**మందమర్రి / మీడియా టుడే ,జూన్ 28 2026:**

అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ తమపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై తీవ్రంగా స్పందిం చింది. సోషల్ మీడియాలో అవాస్త వాలు వ్యాప్తి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యం హెచ్చరించింది. రియల్ ఎస్టేట్ రంగంలో పేరుగాంచిన అంజనీపుత్ర రియల్ ఎస్టేట్, ఇటీవల తమపై జరుగుతున్న దుష్ప్రచారాలపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈ ప్రకటన వెలువడింది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "డిజిటల్ తెరల వెనుక దాక్కుని పిరికిపందల్లా వ్యవహరిస్తున్న వారి ఆటలు ఇక సాగవు. వారి ముసుగులు తొలగిస్తాం. కోట్లాది రూపాయల పరువు నష్ట దావాకు సిద్ధంగా ఉన్నాం. ఫేక్ పీడీఎఫ్ (పిడిఎఫ్) క్రియేటర్లకు గట్టి కౌంటర్ ఇస్తాం" అని తెలిపారు. న్యాయం వైపే తమ సంస్థ నిలుస్తుందని, తప్పుడు వార్తలకు చెక్ పెడతామని వారు హామీ ఇచ్చారు. అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఒక పారదర్శకమైన సంస్థ అని, వినియోగదారుల నమ్మకమే తమ బలం అని యాజమాన్యం పునరుద్ఘాటించింది. అడ్డంకులను అధిగమిస్తూ రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రస్థానంలో నిలుస్తున్నామని, తమ ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందని సంస్థ తెలిపింది. వినియోగదారులందరూ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, కేవలం సంస్థ అధికారిక ప్రకటనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ కోరింది. కుట్రలను భగ్నం చేసి, న్యాయపరమైన చర్యల ద్వారా దుష్ప్రచారకులను ఎదుర్కొంటామని సంస్థ స్పష్టం చేసింది.

## పోలియో రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలి

**ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ- బిక్షపతి**

**ములుగు జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం**

**జిల్లాలో 22,572 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం ఐవీనూ డాక్టర్ గోపాల్ రావు**



**ములుగు జిల్లా జూన్28(మీడియా టుడే)**

భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ- బిక్షపతి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం (ములుగు) ఆధ్వర్యంలో ములుగు పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ- బిక్షపతి మాట్లాడుతూ.. సమాజం నుండి పోలియోను పూర్తిగా నిర్మూలించడానికి యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సమాఖ్యలు మరియు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఐవీనూ) డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లా వ్యాప్తంగా 5 సంవత్సరాల లోపు వయసు గల 22,572 మంది చిన్నారులను గుర్తించామని తెలిపారు. వీరి కోసం జిల్లాలో 312 పోలియో బూత్‌లు, 15 మొబైల్ టీమ్‌లు, మరియు 10 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలియో బూత్‌లు ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తాయన్నారు. ఆదివారం బూత్‌ల వద్ద చుక్కలు వేయించుకోని చిన్నారుల కోసం సోమ, మంగళవారాల్లో వైద్య ఆరోగ్యశాఖ బృందాలు ఇంటింటికీ తిరిగా మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని స్పష్టం చేశారు. జిల్లాలో 35 హై-రిస్క్ అధిక ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి, మొబైల్ టీమ్‌ల ద్వారా అక్కడి చిన్నారులకు కూడా వ్యాక్సిన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియను జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధీర్, పురపాలక సంఘం వైస్ చైర్మన్ ఆసియా, జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ నాగ అనేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ములుగు పురపాలక సంఘం కమిషనర్ సంపత్ రెడ్డి, మాస్ మీడియా అధికారి సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ నందకిషోర్, ఆరోగ్య కార్యకర్తలు రవి, దేవమ్మ మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి నరేష్ తో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 28)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో ఉస్మానియా యూనివర్సిటీలో జూలై 22న జరగబోయే ఫీజు రీయంబర్స్మెంట్ విడుదలకై జరిగే విద్యార్థి సదస్సు పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు కొంపెల్లి నరేష్ తో కలిసి రిలీజ్ చేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కురువ పల్లయ్యఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య, కొంపెల్లి నరేష్ మాట్లాడుతూ. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత 30 నెలలుగా తెలంగాణలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు .ఒకప్పుడు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ నేడు దిగజారిపోయిన స్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాల్లోభవిష్యత్ తెలంగాణ అంటే విద్యార్థులు, విద్యావ్యవస్థ అని చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం విద్యారంగాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. భవిష్యత్ తరాలను నిర్లక్ష్యం చేయడం అంటే తెలంగాణ భవిష్యత్తునే నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. విద్యా వ్యవస్థలో పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, ప్రణాళిక లోపించాయని, విద్యాసంస్థలకు అవసరమైన నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, విద్యావ్యవస్థను గాలికి వదిలేసిందని అన్నారుఈ సందర్భంగా కొంపల్లి నరేష్ నిర్వహణలో వచ్చే నెల జులై 22 వ తేదీన హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థుల సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, విద్యారంగ పరిరక్షణ అంశాలపై జరిగే రాష్ట్ర స్థాయి విద్యార్థి సదస్సు సదస్సుకు భారీ ఎత్తున తరలి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థి నాయకులు, మేధావులు, విద్యావేత్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు వెంకట్, బాలరాజ్, మాధవ్ మహేష్ ఇమ్రాన్ యువరాజ్ కిరణ్ రమేష్ నరసింహ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యమే సమాజ భవిష్యత్

**పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం - పోలియో రహిత గ్రామమే లక్ష్యమని పిలుపు**

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ దాసరి రమేష్, వైద్యాధికారి డాక్టర్ జ్యోతి**

**వరంగల్ జిల్లా బ్యూరో , జూన్ 28, మీడియా టుడే.**



పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా ప్రారంభించారు. ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్, వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, "రెండు చుక్కలు ప్రతి చిన్నారి జీవితానికి ఆరోగ్య రక్షణ కల్పిస్తాయి. పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి. గ్రామంలో ఒక్క చిన్నారి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా అందరూ సహకరించాలి" అని పిలుపునిచ్చారు. అలాగే పోలియో రహిత ఖానాపురం గ్రామ నిర్మాణమే తమ లక్ష్యమని పేర్కొంటూ, ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. కేంద్రాలకు రాలేని చిన్నారులను గుర్తించి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ మణెమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జమ్మిచేడు జములమ్మ ఆలయంలో తెలంగాణ సాదు పరిషత్ ఆధ్వర్యంలో మహాజన శక్తి కార్యక్రమం

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 28)**



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని నడిగడ్డ ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందిన జమ్మిచేడు జములమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ సాదు పరిషత్ ఆధ్వర్యంలో మహాజన శక్తి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సాధువులు, హిందూ సామాజిక వర్గాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షుడు శంకర్ స్వామీజీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పించిందని, హిందూ దేవాలయాలలో దర్శనం చేసుకునే హక్కు భక్తులందరికీ ఉందని పేర్కొన్నారు. ఇటీవల మల్దకల్ మండలంలోని మద్దెలబండ గ్రామంలో తనను పోలీసులు నిర్బంధించిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, సంబంధిత అంశంపై అధికారులు చట్టబద్ధంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జములమ్మ అమ్మవారిపై భక్తులకు ఉన్న విశ్వాసాలను గౌరవించాలని, ఆలయ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందువులందరూ పరస్పర సహకారం, సామరస్యంతో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేదయోగి మహారాజ్, ఆత్మ రామస్వామి, సి.వి.ఆర్. ప్రసాద్ జీ, డాక్టర్ పురుషోత్తం, కీర లింగేశ్వర స్వామి, ప్రియా చౌదరి తదితరులు పాల్గొన్నారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, స్థానిక హిందూ బంధువులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ధార్మిక విలువలు, సామాజిక ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలపై చర్చలతో సాగింది.

# పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## సర్పంచి దున్నా. శ్రీనివాస్



నడిగూడెం, జూన్28 (మీడియా టుడే)-: పోలియో రహిత సమాజం నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. ఆదివారం నడిగూడెం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం,ఉర్దూ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలను వేయించాలని తల్లిదండ్రులను కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం వైద్య శాఖ ఆధ్వర్యంలో పోలియో రహిత సమాజ నిర్మాణం కొరకు నిర్వహిస్తున్న మహా ఉద్యమంలో చిన్నారుల ఆరోగ్యం కొరకు జరుగుతున్న పోరులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా మనిషా ప్రదీప్, బాణాల సతీష్ కుమార్, కాసాని శైలజ సతీష్,గుండు మహేంద్ర ప్రసాద్, షేక్ నాజియా రియాజ్, ఏఎన్ఎం సుజాత,ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మీ, సునీత,శ్రీలక్ష్మి అంగన్వాడీ టీచర్లు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# సహజ సిద్ధ పద్ధతులతో నారుమడి యాజమాన్యం.

నడిగూడెం, జూన్28 (మీడియా టుడే)-:



సహజసిద్ధ పద్ధతులతో వరి నారుమడి యాజమాన్యం పాటించాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి )తెలిపారు ఆదివారం మండల పరిధిలోని బృందావనంపురంలో పలువురు రైతుల వరి నారుమళ్ళను పరిశీలించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. రసాయన ఎరువులు ఉపయోగించకుండా నారుమడి రెండు సార్లు దున్నిన తర్వాత దమ్ములో మూడు నుంచి నాలుగు కిలోల వేప పిండి, 10 కిలోల ఘనజీవామృతం తో కుళ్ళిన 20 కిలోల పశువుల పెంట కలిపి కలియ దున్నాలి. అవకాశం ఉంటే తొలి దుక్కిలో వేప, సీతాఫలం, జిల్లేడు, వెంపలి తదితర ఆకులను కలియ దున్నాలి. ఇలా చేయడం వలన నారుమడికి సహజ రక్షణ లభిస్తుంది.అనంతరం భీజామృతంతో విత్తన శుద్ధి చేసిన విత్తనాలను నారుమడిలో చల్లాలి. నారు పెరిగే దశలో జీవామృతం 100 లీటర్లు నారుమడికి నీటి ద్వారా పారించాలి. ఇలా చేయడం వలన నారు దృఢంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అలాగే నారుమడి పై పచ్చ దీపపు పురుగులు, పచ్చ కొమ్ము ఉన్న లద్దె పురుగులు, గోధుమ రంగు ఆకుమచ్చ, అగ్గి తెగులు ఆశిస్తే నీమాస్త్రం పిచికారీ చేయాలని రైతులకు వివరించారు. ప్రస్తుత వానాకాలం సీజన్ నుండి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు ఒక అర ఎకరంలో లేదా పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మీడియా టుడే అచ్చంపేట (జూన్ 28):



అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ లో నూతనంగా ఇందిరమ్మ నిర్మించుకున్న వారి ఆహ్వానం మేరకు ఆదివారం గృహప్రవేశ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యాయులు, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, గతంలో పేదవాళ్లను మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలి ఇల్లు లేని గ్రామంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ సహాయం లో ఇందిరమ్మ ఇల్లు వచ్చినయ్ తప్ప తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క గ్రామంలో పేదవారికి ఇండ్లు ఇవ్వడం జరగలేదని. ఇట్టి విషయాన్ని ప్రజలు మేధావులు జర్నలిస్టులు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, మండల అధ్యక్షులు కర్నె లక్ష్మీనారాయణ, మామిళ్ళపల్లి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, గోవర్ధన్ రెడ్డి,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు బహుజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియోరహితసమాజస్థాపనకు అందరూకృషి చెయ్యాలి

## బోదులబండప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత

నేలకొండపల్లిజూన్28( మీడియా టుడే)



భారతదేశాన్ని పోలియోరహిత దేశంగాతీర్చిదిద్దడంలోప్రతి ఒక్కరూబాధ్యతగాభాగ స్వాములు కావాలనిబోదులబండ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత పిలుపునిచ్చారు.ఆదివారం బోదుల బండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ నాగార్జున పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ గీత మాట్లాడుతూ సమాజం నుండి పోలియోను పూర్తిగానిర్మూలించడానికియువజనసంఘాలు,, స్వచ్ఛందసేవాసంస్థలు,మహిళాసమాఖ్యలుప్రజలుస్వచ్ఛందంగా ముందుకు వచ్చికార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కోరారు. 0.నుంచి5 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలందరి కీపోలియోచుక్కలు వేయించాలని ఆమె చెప్పారు. బోదుల బండ ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఈరోజు 96% మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆమె చెప్పారు. మిగిలిన నాలుగు శాతం మంది పిల్లలకు మా సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసుకోని పిల్లలను గుర్తించి వారికి సోమవారం.మంగళవారంపోలియో చుక్కలు వేస్తారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు. డాక్టర్ అర్జున్. గౌతమ్. హెచ్ ఆర్ రమేష్. ఏఎన్ఎం లలిత. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చుక్క.. ప్రతి చిన్నారికి రక్షణ

**పోలియో రహిత తెలంగాణే లక్ష్యం - ప్రతి తల్లిదండ్రి పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలి**

**చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు..**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ 28(మీడియా టుడే)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం రోజున నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైద్యాధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని రాష్ట ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని వాటిని రాష్ట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 28 జాతీయ ఆరోగ్య మిషన్ కింద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా కలెక్టర్ పోలియో చుక్కలు వేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైందన్నారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి కుటుంబం తమ చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్య రక్షణకు సురక్షితమైనవి, అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేంద్రాలకు రాలేని చిన్నారులకు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తీసుకునే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ గణేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఇతర సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

**రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డాక్టర్ మెదక్ జిల్లా శివ్వంపేట మండలం**

**పిల్లుట్ల గ్రామంలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.**




మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 28

పిల్లుట్ల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక. సామాజిక న్యాయానికి చిహ్నం. ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతి. ప్రతి యువకుడికి స్ఫూర్తి గా నిలుస్తుందన్నారు. అంబేద్కర్ గారి జీవితం -- మనందరికీ ఆదర్శమన్నారు.చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నారు. చదువుతో ప్రపంచాన్ని గెలిచారన్నారు. వారు మనకు చెప్పిన గొప్ప సందేశం ఒక్కటే... పుట్టుక మన చేతిలో ఉండదు... కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుందన్నారు.బాబాసాహెబ్ డా. బి ఆర్ అంబేద్కర్ బహుభాషావేత్త. ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రం, చరిత్ర అన్నింటిలో నిష్ణాతుడు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేశారు. అంబేద్కర్ గారు తన కోసం జీవించలేదు. సమాజం కోసం జీవించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. సమాన హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించారు. గౌరవంగా జీవించడం ప్రతి మనిషి హక్కు" అని ఆయన మనకు నేర్పించారు. మన దేశానికి బీ.ఆర్ అంబేద్కర్ అందించిన అత్యంత గొప్ప కానుక భారత రాజ్యాంగం. రాజ్యాంగం ప్రతి భారతీయుడికి... సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన జీవితం అందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పి గా పిలుస్తామన్నారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం మనమందరం కలిసి ముందుకు సాగుదాం. మన యువత... బాబాసాహెబ్ జీవితాన్ని చదవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి. విద్యను ఆయుధంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అద్దె భవన్లో నడుస్తున్న బీసీ సంక్షేమ వసతి గృహా లకు సొంత భవనా లు నిర్మించాలి

## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్

మీడియా టుడే అచ్చంపేట (జూన్ 28):




భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట లో ఉన్న బీసీ హాస్టల్లో తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ అద్దె భవనాల్లో నడుస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలను సొంత భవనాలు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు సరిపడా వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి బీసీ సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు మంజూరు చేసేలా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మమత,, విజయలక్ష్మి , వైష్ణవి, మహేష్, శివ అనిల్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటికలను సొంతం చేసి గృహప్రవేశం చేయించిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి

**సమాజంలో సేవా భావం ఇంకా సజీవంగానే ఉందని నిరూపించిన గార్లపాటి మహేష్ రెడ్డి**

నడిగూడెం, జూన్ 28(మీడియా టుడే)-:



ఉండటానికి ఇల్లు లేక, ఆ దంపతులు పడుతున్న నరకయాతన చూచి సొంతింటి కలను నెరవర్చాలనే దృఢ సంకల్పంతో నడుం బిగించి ఆ దంపతులకు సొంతింటి కలను నెరవేర్చిన మానవతావాది సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి. మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో నివాసముంటున్న సిద్దయ్య కుటుంబం ఉండటానికి ఇల్లు లేక, వృద్ధాప్య సమయంలో ఇబ్బందులు పడుతున్న ఆ దంపతులకు తన సొంత ఖర్చులతో ఇంటిని నిర్మించి ఆదివారం రోజు ఆ కలను నెరవేర్చి గృహప్రవేశం జరిపించిన మానవతా వాది గార్లపాటి మహేష్ రెడ్డి. మహేష్ రెడ్డి నిర్మించిన ఆ ఇంటిని గ్రామం మొత్తం అభినందించారు.సొంతింటి కలని నెరవేర్చిన ఆ దంపతులు అతనికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రోజు అట్టహాసంగా జరిగిన గృహప్రవేశానికి గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మతో కలసి గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, గ్రామస్తులు రామిరెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయ్, మహేష్, జానీ, నయీమ్, గోపి ఉపేంద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత గ్రామ నిర్మాణమే లక్ష్యం

## సర్పంచ్ ననుమాస కరుణాకర్

మీడియా టుడే న్యూస్,నర్సంపేట,జూన్ 28



మండల పరిధిలోని పాత ముగ్ధంపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పల్స్ పోలియో జాతీయ కార్యక్రమాన్ని సర్పంచ్ ననుమాస కరుణాకర్,ఉప సర్పంచ్ ఆల్వాల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ,దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టాలంటే ప్రతి తల్లిదండ్రి సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో చుక్కలు వేయించి,వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.పిల్లల జీవితాల్లో శాశ్వత వైకల్యానికి కారణమయ్యే పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. "రెండు చుక్కలే... జీవితాంతం రక్షణ" అనే నినాదాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకుని,ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, గ్రామ ఆరోగ్య సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో రహిత భవిష్యత్తుకు ముందడుగు

**సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి**

మీడియా టుడే,జూన్ 28/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం ఆదివారం రోజు సర్పంచుల ఫోరమ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం.0- 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా 2 పోలియో చుక్కలు వేయించండి పోలియోపై విజయం సాదిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, ఆశ వర్కర్ ఎర్ర స్వరూప,వార్డ్ మెంబర్లు మెట్టు జితేందర్ రెడ్డి, దుర్గం మల్లేష్ యాదవ్, కావటి స్వామి, దుర్గం యాదిమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 97.8 % పల్స్ పోలియో విజయవంతం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 28**

మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఆదివారం నాడు పోలియో 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , 157 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు , 1 అర్బన్ హెల్త్ సెంటర్ , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పటల్ పరిధిలో గల 5 సంవత్సరముల లోపు పిల్లలకు 97.8 % పోలియో చుక్కలు వేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ తెలిపారు .457 పోలియో బూతులు, 46 రూట్లు, 20 ట్రాన్సిట్ సెంటర్లు, 872 టీమ్స్ , 1828 సిబ్బంది ద్వారా 75496 మంది పిల్లలకు గాను ఈరోజు 73643 మంది పిల్లలకు ( 97.8 %) పోలియో చుక్కలు వేశామని, నాతో పాటు , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. జయశ్రీ , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. లు , ప్రోగ్రాం అధికారులు , మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొని పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈరోజు పోలియో బూత్ ల వద్ద పోలియో చుక్కలు వేసుకోని 5 సంవత్సరాల లోపు పిల్లలకు వారి ఇంటివద్దకే వెళ్లి రేపు, ఎల్లుండి ( 29,30 తేదీలలో) పోలియో చుక్కలు వేస్తామని , రాష్ట్ర హెల్త్ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఒక్కరూ కూడా మిగలకుండా ఆక్షన్ ప్లాన్ ద్వారా పర్యవేక్షణ చేశామని , పల్స్ పోలియో ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకులు డా. అరుణ్, జాయింట్ డైరెక్టర్ జిల్లాలో పర్యవేక్షణ చేస్తున్నారని , రాజకీయ ప్రతినిధులకు , జిల్లా అధికారులకు,జర్నలిస్టులకు , ప్రజలకు , సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల ఇండ్లు కూల్చి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ జూన్ : 28**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ -సిపిఐ మండల సమితి సమావేశం కామ్రేడ్ సల్వాద్రి రవీందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూలి రాష్ట్రవ్యాప్తంగా అనేకమైన ప్రజా సమస్యలు చాలా పేరుకు పోతున్నాయి. పేదలు వేసుకున్న గుడిసెలు కూలగొడుతున్న ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో జాప్యం, సన్నాళ్లకు బోనస్ లేదు, , రైతు బంధు లేదు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలను గుర్తించి వారికి ఇండ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, మండల కౌన్సిల్ సభ్యులు పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, పులి పలుపుల మల్లేశం, కట్ల యాదగిరి, బత్తుల బిక్షపతి, కొయ్యగూర రా జముల్లు, మారోజు నరసింహాచారి, సలగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం ఆధ్వర్యంలో పెరిక విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ నగదు బహుమతి పంపిణీ.

**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 28):**



అచ్చంపేట పట్టణంలోని పెరిక సంఘం భవనంలో ఆదివారం 10వ తరగతి, ఇంటర్ లో ప్రతిభ చాటిన పెరిక విద్యార్థిని, విద్యార్థులకు, అచ్చంపేటలోని పెరిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుల పెద్దలు పోకల మనోహర్ విద్యార్థినీ, విద్యార్థులకు, షీల్డ్ బహుకరించి నగదు ప్రధానం చేసి శాలువాతో కప్పి సత్కరించారు. అనంతరం ఈ మధ్యనే జరిగిన అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన అంగిరేకుల బిక్షపతి, కోశాధికారిగా ఎన్నికైన పోకల ప్రవీణ్ ను కుల పెద్దలు పోకల మనోహర్ మరియు కుల సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల పెద్దలు పోకల మనోహర్, అంగిరేకుల బిక్షపతి,పోకల శ్రీధర్, పోస్ట్ ఆఫీస్ శ్రీనివాసులు, పెరిక సంఘం ప్రతినిధులు పెరిక సంఘం సభ్యులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలి

### ఉద్యమ గాయకుడు పెరుమాండ్ల శ్రీనివాస్ డిమాండ్

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా జూన్ 28)**



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమ గాయకుడు పెరుమాండ్ల శ్రీనివాస్ కోరారు. గూడూరు శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో కళాకారులు తమ ఆటపాటల ద్వారా ప్రజలను ప్రత్యేక రాష్ట్ర సాధన వైపు నడిపించారని ఆయన గుర్తుచేశారు. ఉద్యమ సమయంలో ముందువరుసలో నిలిచిన కళాకారులు ప్రస్తుతం నిరుద్యోగ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కళాకారులకు సాంస్కృతిక సారథి ద్వారా అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రయోజనాలు అందించడం అవసరమని పేర్కొన్నారు. అలాగే వృత్తి కళాకారులకు పెన్షన్ అందించడంతో పాటు, డిపిఆర్వో ద్వారా ప్రతి నెల 20 రోజులు ఉపాధి కల్పించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే కార్యక్రమాల్లో వారి కళా నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జన్ను సారయ్య, బుర్ర శ్రీనివాస్, బట్టు సురేందర్, మెరుగు మహేష్, మెరుగు భద్రయ్య, మేడ వెంకన్న, బోడ సాంబయ్య, వాసం వెంకన్న, బొక్కల యకస్వామి, వెంకటేశ్వర్లు తదితర కళాకారులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్ పోలియో రహిత నిర్మాణానికి కృషి చేయాలి

### అదనపు కలెక్టర్ భుజంగరావు

**నిజామాబాదు జూన్ 28 : (మీడియా టుడే ప్రతినిధి)**



ఐదేళ్ళలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మాణానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ా నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారు లందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? అవసరమైన డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 28**

కొండాపూర్ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని, ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోలియో అనేది చిన్నారుల్లో శాశ్వత అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకర వైరస్ వ్యాధి. అయితే, సమయానికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఉచితంగా పోలియో చుక్కలను అందిస్తోంది. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, జే. బలరాం యాదవ్, డా. రమేష్ గౌడ్, తిరుపతి యాదవ్, తోట వెంకటరమణ, మోదుగు ప్రసాద్ రావు, పుణ్యవతి, గిరి గౌడ్, కేశం కుమార్ ముదిరాజ్, సత్తిబాబు, నీలం లక్ష్మి నారాయణ ముదిరాజ్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, సయ్యద్ ఖాసీం, నాగరాజు, నరేష్, విజయ్, జహంగీర్, రఫియా బేగం, ప్రభాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణవల్లమాలలకుజరిగిన అన్యాయాన్నిమంత్రి పొంగులేటికి వివరించినమాలమహానాడు నేతలు

**నేలకొండపల్లి జూన్ 28 మీడియా టుడే ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతమాలల కు జరుగుతున్న అన్యాయాన్ని ఆదివారం.తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ.గృహనిర్మాణ.సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి మాలమహానాడు నేతలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఎస్సీ వర్గీకరణ ద్వారాప్రభుత్వం కేటాయించిన రోస్టర్ పాయింట్లలో గ్రూప్ త్రీ లోని మాలలకువిద్యా ఉద్యోగాలలో తీవ్రమైనఅన్యాయం జరుగుతుందని మంత్రి పొంగులేటికి వివరించారు రోస్టర్ పాయింట్లు లోని 22వనెంబర్లోఉన్నమాలలకు 16లోపు కేటాయించాలని కోరారు రోస్టర్ పాయింట్లను పున సమీక్షించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు గుంతేటి వీరభద్రం. లింగాల రవికుమార్.వరద నరసింహారావు.కొరివి దయానంద్.కామా ప్రభాకర్.దాసరి శ్రీనివాస్. కరాటే వేణు. జమ్మి వీరబాబు. గుమ్మడి కనకరాజు. పంబా నాగేశ్వరరావు. కొప్పులసోమయ్య. పుష్పరాజ్. నాగేందర్. పోస్టల్.కృష్ణ.బిందెరమేష్.అయోధ్య.జి అంజి.నారుమల్ల వెంకన్న. కొప్పుల రామారావు. పాగా యోనా.తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్, ముస్తాబాద్ లో, పోలియో చుక్కల బూతులు సందర్శన డాక్టర్.రామకృష్ణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 28**

అంబేద్కర్ నగర్ యు.పి.హెచ్.సి మరియు పి.హెచ్.సి పోతుగల్, ముస్తాబాద్ రైతు వేదిక పోలియో బూత్ లను ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ (పి.ఓ -ఎన్.సి.డి ) డాక్టర్. రామకృష్ణ సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా పోలియో చుక్కల పంపిణీ, లబ్ధిదారుల నమోదు, బూత్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, ఎవరూ మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు

## పల్స్ పోలియో చుక్కలు వేసిన గ్రామ ఉపసర్పంచ్ ముత్యం

**భైంసా జూన్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**




తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ముత్యం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్ల వెంబడి లారీల పార్కింగ్ తీవ్ర ఇబ్బందులతో ఊటూరు గ్రామ ప్రజలు

**- పరిమితికి మించి వాగులో లోతు ఇస్తున్న పట్టించుకోని అధికారులు.**

**-నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న అధికార యంత్రాంగం**

**మానకొండూర్,జూన్ 28:(మీడియా టుడే.)**



కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలోని ఇసుక రీచూలు నడుస్తున్నాయి. కానీ వాటికి లారీల పార్కింగ్ స్థలం లేక ఊటూరు మరియు పచ్చునూరు ఆర్ అండ్ బి రోడ్డు కు ఇరువైపులా లారీలను పార్కింగ్ చేయడం చేత గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఊటూరు నుండి కరీంనగర్ కు బ్రతుకు కోసం ద్విచక్ర వాహనాల పైన వెళ్లి వారికి కూడా ఇబ్బంది అవుతుంది. బడి బస్సులో విద్యార్థులకు కూడా,అలాగే కరీంనగర్ నుండి ఊటూరుకు టీఎస్ఆర్టీసీ బస్సు వచ్చే సమయంలో కూడా లారీలు రోడ్డు పై పార్కింగ్ చేయడం చేత ప్రయాణికులు చాలా ఇబ్బంది అవుతుందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. దీనితో మూడు కిలోమీటర్ల ముందే పచ్చునూర్ లో బస్సును ఆపి ప్రయాణికులను దించడం చేత ప్రయాణికులు నడుచుకుంటూ వెళ్లడం వళ్ళ . అసలే వర్షాకాలం రోడ్డుకు ఇరువైపులా ఎండిన చెట్లు గాడుపుతో తీవ్ర ఇబ్బందులతో బిక్కు బిక్కు మంటు గమ్యస్థానం చేరుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక క్వారీలో యజమానులు పర్మిషన్ గోరంతా తీసేది కొండంతగా, అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు .దీని పై తక్షణమే సంబంధిత శాఖ అధికారులు , ప్రజా ప్రతినిధులు చర్య తీసుకొని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పల్స్ పోలియో చుక్కలు ఎంతో విలువైనవి ఉప సర్పంచ్ హనుమంత్ రావు

**ముధోల్ జూన్ 28 మీడియా టుడే జిల్లా ప్రతినిధి: తరోడ**



గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ హనుమంత్ రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్స్ పోలియో చుక్కలు ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు ఎంతో విలువైనవి. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత" అని అన్నారు.పోలియో నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రతి కుటుంబం సహకరించాలని, ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి విడతలో పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి.ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జూన్ 28:**

ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పోస్టాఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా మార్చడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వైద్యుడిగా ఆరోగ్య రంగంపై తనకు ప్రత్యేక అవగాహన ఉందని పేర్కొంటూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు.నియోజకవర్గంలో ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ప్రజలు అపోహలను వీడి తమ పిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, వివేకానంద, సుబూర్, లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుడు ముంతాజ్ సేట్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ, సాయి సేట్, చంద్రశేఖర్ ఆచారి, రాజు, లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రవీణ్, ధరణి, భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## "చాంత్రోకి గూంజ్ "కార్యక్రమం

**నిజామాబాదు జూన్ 28 (మీడియా టుడే ప్రతినిధి):**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమం కాకతీయ కాలేజ్ లో డిసిసి నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నూడ చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ...కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశంలో విద్యార్థులు, యువత భవిష్యత్ ఆందోళనకర పరిస్థితిలో ఉందని చెప్పారు.దేశంలో విద్యార్థులు, నిరుద్యోగులతో కేంద్రంలోని బీజేపీ సర్కార్ చెలగాటం ఆడుతోందని అన్నారు. పేపర్ లీకేజీలతో విద్యార్థులను మోసం చేయడం, నిరుద్యోగులను మోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ...వారికి అండగా లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ...దేశ వ్యాప్తంగా విద్యార్థులు, యువతతో గొంతు కలిపి పోరాటానికి శ్రీకారం చుట్టారు.విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలే ప్రధాన ఎజెండాగా విద్యార్థుల సమస్యలు, సూచనలు, అనుభవాలను నేరుగా తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ విద్యార్థులు, నిరుద్యోగులను ప్రత్యక్షంగా కలుస్తున్నారు.కాంగ్రెస్‌తో చేయి కలిపి మీ గొంతు వినిపించండి... మీ కలలు దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరం, మీ పోరాటమే దేశంలో విద్యా సంస్కరణలకు నాందిగా మారుతుందన్నారు. 'ఛాత్రోం కీ గూంజ్' రాజకీయ కార్యక్రమం కాదనీ, దేశ యువత భవిష్యత్తు కోసం ప్రారంభమైన జాతీయ ఉద్యమనీ చెప్పారు. విద్యార్థి, యువత కలలను సాకారం చేస్తేనే భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని విశ్వసిస్తున్న కాంగ్రెస్ పార్టీ, దేశ యువతకు విద్య, ఉపాధి, సమాన అవకాశాలు అందించేందుకు నిత్యం పోరాడుతుందన్నారు. విద్య వ్యవస్థలో సంస్కరణలు చేపట్టడమే కాకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యే వరకూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీతో అన్ని వర్గాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,సీనియర్ నాయకులు జావీద్ అక్రమ్,ప్రీతం, ముస్తఫా,గోవర్ధన్, వహీద్ , తదితరులు పాల్గొన్నారు

## నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**మీడియా టుడే న్యూస్,గీసుకొండ,జూన్ 28**

నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.ఆదివారంఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలోశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం రెండవ తేది నుండి ఐదో తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకుఏర్పాట్లు పూర్తయ్యాయని,ఈ కార్యక్రమానికి అటవీ,పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలోధ్వజస్తంబ దాతవేములపల్లి సంతోష్,ఈఓ ప్రసాద్,అర్చకులు రామాచార్యులు,విష్ణు,కొనే వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

## హై రిస్క్ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్,ఏంజెలా అల్ఫ్రెండ్

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే, జూన్ 28**



హైరిస్క్ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్ కలిసి ఆదివారం జిల్లాలోని హై రిస్క్ ప్రాంతాలు, గుడిసెలు, ఇటుక బట్టీలు వలస కార్మికులు నివసిస్తున్న ప్రాంతాలు, తాత్కాలిక నివాస ప్రాంతాలో పల్స్ పోలియో అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పోలియో బూత్‌ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తీరును పరిశీలించారు. బూత్‌ల వద్ద అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ నిల్వలు, కోల్డ్ చైన్ నిర్వహణ, వ్యాక్సిన్ క్యారియర్లు, మార్కింగ్ విధానం, ట్యాలీ షీట్లు, నమోదు రిజిస్టర్లు, ఇతర రికార్డులను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అనంతరం చంద్రంపేట, రాజీవ్ నగర్ పరిసర ప్రాంతాల్లోని కుటుంబాలతో మాట్లాడారు.15 మంది ఐదేళ్ల లోపు చిన్నారులకు డీఎంహెచ్‌వో డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ పల్స్ పోలియో చుక్కలు అందించారు. వైద్య బృందాలు పోలియో చుక్కలు వేస్తున్నాయని, మిగిలిపోయిన చిన్నారులను గుర్తించి తదుపరి రోజు నిర్వహించే హౌస్-టు-హౌస్ కార్యక్రమంలో తప్పనిసరిగా కవర్ చేస్తున్నామని తెలిపారు.

## పల్స్ పోలియోకు ముందు శ్రమదానం

**జగదేవ్ పూర్ : జూన్28: (మీడియా టూ డే)**



జగదేవ్ పూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో సర్పంచ్ దీన రాజలింగం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముందు పాత గ్రామ పంచాయతీ కార్యాలయ పరిసరాల్లో శ్రమదానం నిర్వహించారు. అనంతరం 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీన రాజలింగం మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు, రెండు పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




**మీడియా టుడే న్యూస్,గీసుకొండ, జూన్ 28**

గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామ పరిధిలో గల పిడిఆర్ గార్డెన్ నందు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15,16,17వ డివిజన్ల పరిధిలోని మహిళా సమైక్య గ్రూపు సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.మహిళలల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు.మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు,లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికా బద్దంగా అందచేయాలని అధికారులకు సూచించారు.కుటుంబ అభ్యున్నతి లో మహిళలే కీలకమన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని,ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,2047 విజన్ మహిళా సాధికారికత సాధన అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ ప్రయాణం,వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.

# అధికార మదంతో నిరుద్యోగుల పొట్టకొడుతున్నారు

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 28**

కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ కాంప్లెక్స్ దుకాణ సముదాయాల కేటాయింపులో జరిగిన అక్రమాలను నిరసిస్తూ నిరుద్యోగ దళిత యువత చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. దుకాణాలను అనర్హులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారు ఈ ఆందోళనను ఉధృతం చేశారు.ఈ దీక్షా శిబిరానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు విజితా రెడ్డి తమ అనుచర గణంతో చేరుకుని ఆందోళనకారులకు సంఘీభావం ప్రకటించారు.జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పట్టణం నడిబొడ్డున నిరుద్యోగ దళిత యువకులు తమ న్యాయమైన హక్కుల కోసం నిరసనలు చేస్తుంటే, అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ప్రభుత్వం ఎంత నిద్రావస్థలో ఉందో అర్థం చేసుకోవడానికి ఈ ఘటనే నిదర్శనమని విమర్శించారు.అర్హులైన దళిత నిరుద్యోగులకు దక్కాల్సిన షట్టర్లను, అధికార పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ మబ్బు రామరాజు తన అనుచరులతో పాటు నిబంధనలకు విరుద్ధంగా తన పేరుపై షట్టర్ కేటాయించుకుని నిరుద్యోగుల పొట్టకొట్టారని ఆయన ఆరోపించారు. పరిపాలన అనుభవం లేని వారికి అధికారం కట్టబెడితే ఇలాగే అర్హులను విస్మరిస్తారని ఆయన మండిపడ్డారు. కౌన్సిలర్ అధికార మదంతో వ్యవహరించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రిలే దీక్షలో కూర్చున్న చెన్నయ్య, ఎడ్ల బాలరాజు, కమటం చిన్న, బాలరాజు, బి. శేఖర్, ఎన్. రాజు, వల్లభ శ్రీను, ఎన్. నాని, డి. మల్లేష్, దార మల్లేష్, ఎస్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చల విడిగా ఇసుక రవాణా తనిఖీ అధికారులు ఎక్కడ


**జిల్లాలు దాటుతున్న ఇసుక రవాణా జేబులు నింపుకుంటున్న అక్రమా వ్యాపారులు**

**అర్థరాత్రుల్లు,సెలవు దినాల్లో కూడా అగని ఇసుక దందా జోరు**

**గ్రామాలలో సైతం ,నిర్లక్ష్యంగా మితిమీరిన వేగం ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా...?**

**చూసి చూడనట్టు ఉంటున్న , మైనింగ్, పోలీస్, టాస్ఫోర్స్, అధికారులు**

**టీ,ఆర్,పీ మండల అధ్యక్షుడు బుర్ర అశోక్ గౌడ్**





**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే, జూన్ 28 :**

నానాటికీ రెచ్చిపోతున్న ఇసుక రవాణా వాహనాలు మితిమీరిన వేగం ,గ్రామాల్లో సైతం వేగా పరిమితి పాటించక పోవడం చూస్తుంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్టే అనిపిస్తుంది అని టీ, ఆర్,పీ మండల అధ్యక్షుడు బుర్ర అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు రామంచ మోయాతుమ్మే ద వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అని,ఇతర గృహ నిర్మాణాల కోసం అని ఇసుక వివిధ గ్రామాలకు ట్రాక్టర్ లా ద్వారా సరఫరా నిరంతరం జరుగుతూనే ఉంది ఈ ట్రాక్టర్ లు రామంచా నుండి ఇందుర్తి మీదుగా నవాబుపేట్, కొండాపూర్ గ్రామం గుండ మిగితా గ్రామాలకు వెళ్తుంది కొండాపూర్ నుండి సిద్దిపేట జిల్లా కు కూడా ఇసుక అక్రమ రవాణా అవుతుంది మరి ఇది సక్రమమైన రవానేనా లేక నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందా అన్న విషయం పైన పలు అనుమానాలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి ఇంకా ప్రతి రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకు ట్రాక్టర్ లు ట్రిపర్ లు సైతం కొండాపూర్, నవాబుపేట్, ఇందుర్తి గ్రామాలగుండ రామంచ వాగు నుండి ఇసుక సరఫరా అవుతుంది మరి ఈ విషయం అధికారులకు తెల్వదా లేక తెలిసిన చూసి చూడనట్టు వదిలేస్తున్నారా, మరి ప్రభుత్వ, మైనింగ్, పోలీస్, టాస్ఫోర్స్, అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా సాయంత్రం ఆరు గంటల తరువాత కూడా ఇసుక ట్రాక్టర్ లు నడుస్తున్నాయి అని మళ్ళీ ఉదయం ఆరు కాకముందే మళ్ళీ ఇసుక రవాణా జరుగుతుంది అని అప్పుడు ఓ, టీ ,పీ ,లు సైతం ఉండవని ఆన్లైన్ బుకింగ్ లు కూడా ఒపెన్ కాదు అని మరి అప్పుడు ఆ ట్రాక్టర్ లు ఎక్కడి నుండి ఎవరి అనుమతితో నడుస్తున్నాయి అని ప్రతి రోజూ అర్ధ రాత్రి వరకు ఇసుక రవాణా జరుగుతున్న సమబందిత అధికారులు ఇటు వైపు దృష్టి పెట్టకపోవడం కనీసం నెలకు ఒక్క సారి కూడా తనిఖీ లు చేయకపోవడం చూస్తుంటే , అధికారుల వ్యవహారం పైన పలు అనుమానాలు కలుగుతున్నాయి అని అశోక్ గౌడ్ అన్నారు, ట్రాక్టర్ లు మైనర్ డ్రైవర్లు కూడా నడుపుతున్నారు అని అలాగే సెల్ ఫోన్ వాడుతూ నిర్లక్ష్యంగా నడుపుతున్నారు అని గ్రామాల్లో కూడా వేగాన్ని తగ్గించడం లేదని ఇలా మితిమీరిన వేగం వలన ప్రజల ప్రాణాలకు అపాయం కలిగితే భాధ్యత ఎవరిది అని ఆయన ప్రశ్నించారు. రవాణా చేసే వాహనాలకు నంబర్ ప్లేట్ లు కూడా సరిగ్గా లేవు అని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక రవాణా వాహనాలను తనిఖీ చేసి మితి మీరిన వేగం వెళ్లకుండా, మైనర్ లకు వాహనాలు ఇవ్వకుండా, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకుండ, చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు .అదే విధంగా అర్ధరాత్రి వరకు రవాణా చేస్తున్న ఇసుక వాహనాల పైన దృష్టి పెట్టాలని, సెలవు దినాల్లో అలాగే ఉదయం రాత్రి సమయం దాటినక అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని, లేని ఎడల ఈ విషయాన్ని టీ, ఆర్, పీ పార్టీ పక్షాన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మండల అధికారుల పైన, ట్రాక్టర్ల యాజమానుల పైన చర్య తీసుకునేలా చేస్తాం అని అన్నారు ...

# కార్పొరేట్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా

**సామాన్యులకు చలానాలు... కార్పొరేట్‌కు మినహాయింపా**

**విశాల్ మార్ట్‌కు ప్రత్యేక చట్టమా**




**కోదాడ , జూన్ 28 (మీడియా టుడే ప్రత్యేక కథనం)–:**

పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.పట్టణంలోని విశాల్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, షాపింగ్ మాల్ యాజమాన్యం రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను పోలీసులు తీసుకెళ్లినా మాకు సంబంధం లేదు. అనే బోర్డు ఏర్పాటు చేసి తమ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను ఆకర్షించి వ్యాపారం చేసే సంస్థ, వారి వాహనాల పార్కింగ్‌కు కనీస సౌకర్యం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు పట్టణంలో చిన్న షాపుల వద్ద ఒక్కటి లేదా రెండు వాహనాలు నిలిపినా వెంటనే చలానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు, విశాల్ మార్ట్ ముందు రోడ్డంతా వాహనాలతో నిండిపోయినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో "చట్టం అందరికీ సమానమా..? లేక కార్పొరేట్ సంస్థలకు వేర్వేరు నిబంధనలా..?" అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రోడ్లపై పార్కింగ్ జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు షాపింగ్ మాల్‌కు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ నిబంధనలు పరిశీలించారా.. ?వినియోగదారులకు పార్కింగ్ లేకుండా వ్యాపారం నిర్వహించేందుకు ఎలా అనుమతించారు..? చిన్న వ్యాపారులపై ఒకలా, కార్పొరేట్ సంస్థలపై మరోలా చట్టం అమలవుతోందా..? ట్రాఫిక్ సమస్యకు బాధ్యులు ఎవరు..?అధికారులు స్పందించాల్సిందేరోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, పార్కింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మాల్ మేనేజర్ ని సంప్రదించగా రోడ్డుపై వాహనాలు నిలిపితే మాల్ కు సంబంధం లేదని, తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలుటాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి..పట్టణంలో షాపింగ్ మాల్స్ ముందు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనట్లయితే కఠిన చర్యలు తీసుకొని ఉన్నట్లు తెలిపారు.వాహనదారులకు అంతరాయం కలగకుండా మాల్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.

# పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

**మరో రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ పంపిణీ**

**పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసిన జిల్లా కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 28**

పిల్లల బంగారు భవిత కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పోలియో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పల్స్ పోలియో ప్రత్యేక శిబిరం పెట్టి వ్యాక్సిన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. పోలియో రహిత దేశమని, 0 నుంచి 5 ఏండ్ల లోపు పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పోలియో రహిత దేశం అలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.పిల్లలు వ్యాక్సిన్ వేసుకుంటే భవిష్యత్తు లో కూడా పోలియో బారి నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదేండ్లలోపు 41,147 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ జిల్లా వ్యాప్తంగా 393 బూత్ లు ఏర్పాటు చేసి వ్యాక్సిన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయించామని వివరించారు. విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ ప్రచారం, వైద్య ఆరోగ్య శాఖ వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రద్దీ ప్రాంతాల్లో వ్యాక్సిన్ వేస్తారని పేర్కొన్నారు. మరో రెండు రోజులు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు చదువు, ఆటల్లో రాణిస్తారని, వారి బంగారు భవితకు మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్ర బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్ ఐ ని కాలసిన బి ఆర్ ఎస్ నాయకులు

**మర్కుక్ జూన్ 28 మీడియాకు టుడే**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల నూతన ఎస్ ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన షేక్ యూనాస్ అహ్మద్ అలీ ని బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య,మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి మర్కూక్ సర్పంచ్ రాణి మల్లేశం,భావనందపూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్,గణేష్ పల్లి సర్పంచ్ రాంరాజు,నరసన్నపేట గ్రామ సర్పంచ్ బాల్ నరసయ్య పాతూర్ సర్పంచ్ భారతి శ్రీనివాస్ ఉపసర్పంచ్ లు సాయిని మహేష్,నాయకులు చింతకాయల స్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారులైన రైతులు రైతు భరోసా పథకం

## లబ్ధి పొందడానికి జూలై 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 28:**

జిల్లాలోని కొత్త పట్టాదారులైన రైతులు రైతుభరోసా పథకం లబ్ధి పొందడానికి జూలై 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తెలిపారు. జూన్15, 2026 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు ఈ విడతలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.?అర్హులైన రైతులు క్రింది పత్రాల జిరాక్స్ ప్రతులను తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) జులై 5 గడువులోగా అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. ?భర్తీ చేసిన రైతుభరోసా దరఖాస్తు ఫారం ?ఆధార్ కార్డ్ జిరాక్స్?కొత్త పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ?బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ఇవ్వాలని తెలిపారు.?జూలై 30 నుంచి నిధుల విడుదల ?దరఖాస్తుల పరిశీలన అనంతరం,రాష్ట్ర ప్రభుత్వం జూలై 30 నుంచి అర్హులైన రైతులకు రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.కావున జిల్లాలోని అర్హులైన కొత్త రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తులను నేరుగా మీ ప్రాంత వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏఈఓ)కుమాత్రమే సమర్పించాలని, చివరి తేదీ జూలై 5 వరకు మాత్రమే ఉన్నట్లు ఆయన స్పష్టంచేశారు.

## నూతన ఎస్ ఐ ని కాలసిన బి ఆర్ ఎస్ నాయకులు

**మర్కుక్ జూన్ 28 మీడియాకు టుడే**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల నూతన ఎస్ ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన షేక్ యూనాస్ అహ్మద్ అలీ ని బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య,మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి మర్కూక్ సర్పంచ్ రాణి మల్లేశం,భావనందపూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్,గణేష్ పల్లి సర్పంచ్ రాంరాజు,నరసన్నపేట గ్రామ సర్పంచ్ బాల్ నరసయ్య పాతూర్ సర్పంచ్ భారతి శ్రీనివాస్ ఉపసర్పంచ్ లు సాయిని మహేష్,నాయకులు చింతకాయల స్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

### ములుగు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్

### సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి

**మర్కుక్ జూన్ 28 మీడియా టుడే**



మర్కూక్ మండల్ పాములపర్తి పాములపర్తి గ్రామ లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ లో ములుగు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్ సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలకు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్,ఉపాధ్యాయుడు మలేష్,కిష్టారెడ్డి,లక్ష్మణ్,రాజయ్య కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా పై నెట్వర్క్ దినోత్సవం

**మంథని, జూన్ 28 (మీడియా టుడే):**



జి సి వి పై నెట్వర్క్ దినోత్సవాన్ని మంథనిలో ఆదివారం పయనియర్స్ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయనిర్స్ బంద లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.పై 2 డే అనేది పై నెట్వర్క్ కమ్యూనిటీ జరుపుకునే ఒక ముఖ్యమైన వార్షికోత్సవం అన్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్ 28న దీనిని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పయనియర్స్ తూర్పాటి రాము, పెండ్యాల రామ్ కుమార్, కోలేటి శ్రీనివాస్, నారమల్ల కృష్ణ, కాసు సమ్మయ్య, దాసరి ధర్మేందర్, గంధం అంజి బాబు, చింతకింది చరణ్, బోడ్డేల రవి, మంతెన రాజేశం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామంలో నూతనంగా సిరి స్టోన్ మెటల్ క్రషర్ ప్రారంభం

### -ప్రారంభించిన ఎంపీ ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యే

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 28:**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిరి స్టోన్ మెటల్ క్రషర్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కంపెనీ డైరెక్టర్ సిరిగిరెడ్డి సంజీవ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మల్లా రెడ్డి మండల నాయకులు గ్రామ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి బోనాలు





**రాయికల్-మీడియా టుడే-జూన్ 28:**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాల జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని...ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరినట్లు తెలిపారు. కాటిపెల్లి గంగారెడ్డి, శ్రీనివాస్, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, చిన్న లింబాద్రి గౌడ్, వేణు, నాగరాజు, రవి తదితరులున్నారు.

## చిన్నారులు పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడేందుకు

# ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలి

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 28 :**


చిన్నారులు పోలియో మహమ్మారి బారినపడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసేకార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాలున్న ప్రతి చిన్నారికి తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాలున్న 34728 చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేసేందుకు 296 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14 మొబైల్ టీములు ,14 ట్రాన్సిస్ట్ టీములు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 1184 మంది వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హైరిస్క్ ఉన్న 25 ప్రాంతాలను కూడా గుర్తించి 137 మంది చిన్నారులకు వాక్సిన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం ఏదేని అనివార్య కారణాలు కారణంగా పోలియో చుక్కలు వేయించలేకపోయిన వారి కోసం ఈ నెల 29, 30 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలిపారు. శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పక చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఒక్క చిన్నారిని వదలకుండా నూరు శాతం అందరూ పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తే లక్ష్యంగా తల్లిదండ్రులు ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యమే రేపటి దేశ ప్రగతికి పునాది అని, పోలియో మహమ్మారి బారిన పడకుండా ప్రతి బిడ్డను కాపాడుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఒక్క చిన్నారి కూడా తప్పిపోకుండా నూరు శాతం పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు తల్లిదండ్రులు సమిష్టిగా నూరు శాతం పోలియో చుక్కలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 99 జీవోను స్వాగతించిన గ్రామ ప్రజలు రైతులు

### ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ అభివృద్ధికి ప్రజల జైకొట్టారు

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూన్ 28**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన 116 ఎకరాల 'పెద్దనట్టు' భూమి విషయంలో కొందరు రాజకీయ స్వార్థం కోసం వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను కొప్పునూరు గ్రామ ప్రజలు, అధికార పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు..గ్రామంలో జీవో 99 కి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారంటూ కొందరు కావాలనే అసత్య వార్తలను సృష్టిస్తున్నారు.. .నిజానికి, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అత్యంత ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని గ్రామ పెద్దలు స్పష్టం చేశారు... కొప్పునూరు గ్రామ సమిష్టి ఆస్తి అయిన 116 ఎకరాల పెద్దనట్టు భూమిని గ్రామాభివృద్ధికి ఎలా ఉపయోగించాలనే దానిపై గ్రామ సర్పంచ్ వడ్డేమాను బిచ్చన్న గ్రామంలో దండోరా వేయించి. ఇంటికొకరి చొప్పున దేవాలయం వద్దకుఆహ్వానించారు.రైతు కమిటీ సమక్షంలో అందరి సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది..గతంలో కబ్జాకు గురైన ఈ 116 ఎకరాల భూమిని కాపాడటానికి 2021 నుండి 2024 వరకు హైకోర్టులో సీనియర్ అడ్వకేట్ పి. వెంకటేశ్వరరావు ద్వారా కేసు నడిపించారు. ప్రస్తుత రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పూర్తి సహకారంతో, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ , వడ్డెమన్ బిచ్చన్న కోర్టులో కేసు గెలిచి, కబ్జాదారుల కోరల నుండి ఈ భూమిని విడిపించి గ్రామానికి దక్కేలా చేశారు. ఈ వాస్తవాన్ని బీచుపల్లి యాదవ్ సభలో ప్రజల ముందు వరించారుబి ...ప్రజాభిప్రాయ సేకరణలో వ్యక్తమైన విభిన్న సూచనలు:గ్రామస్తులందరూ తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకున్నారు.బి రైతుల కోసం :కొందరు గ్రామస్తులు రైతుల ప్రయోజనాల కోసం ఇక్కడ పెద్ద ఎత్తున గోదాములు (వారేహౌసెస్) ఏర్పాటు చేయాలని కోరారు.బి యువతకు ఉపాధి కోసం :మరికొందరు ఇక్కడ పరిశ్రమలు, ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే గ్రామ యువతకు ఉపాధి దొరుకుతుందని, రవాణా వ్యవస్థ పెరిగి గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతుందని సూచించారు.బి ఇతర సూచనలు : భూమిని ఉన్నదున్నట్లు ఉంచాలని కొందరు, ల్యాండ్ లేని పేదలకు భూ



పంపిణీ చేయాలని మరికొందరు వారి అభిప్రాయాలు తెలిపారు.బి అభివృద్ధి వైపే కొప్పునూరు ప్రజల అడుగులు: అనేక చర్చల అనంతరం, అంతిమంగా కొప్పునూరు గ్రామ రైతాంగం, యువత ప్రయోజనాల కోసం, గ్రామాభివృద్ధి కొరకే ఆ 116 ఎకరాల భూమిని ఉపయోగించాలని గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు నిర్ణయించారు.బి మంత్రి జూపల్లి, నాయకులకు కృతజ్ఞతలు: గ్రామ సమిష్టి ఆస్తిని కబ్జాదారుల నుండి కాపాడినందుకు గాను... స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు కి, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ కి, ప్రస్తుత సర్పంచ్ వడ్డేమాను బిచ్చన్న ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి,రైతు కమిటీ సభ్యులు పెద్ద చిన్నరెడ్డి,మేడిపల్లి ఇంద్రసేన రెడ్డి, తగరం శ్రీనివాసులు, వడ్డెమాన్ కుర్మయ్య,పసుల భరత్,గ్రామ పెద్దలు బంకుమిది చక్రదర్ రెడ్డి, కొట్టే పెద్ద స్వాములయ్య కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ కాంతరెడ్డి, మరియు గ్రామ ప్రజలు, హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు..

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### భువనగిరిలో ఎరువులు, విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

### రూ.3 లక్షల ఎరువుల నిల్వలకు స్టాప్ సేల్ ఆర్డర్ - జిల్లా వ్యవసాయశాఖ అధికారి పివి రమణారెడ్డి

**మీడియా టుడే,జూన్27/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందేలా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎరువులు, విత్తన దుకాణాలపై శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి పి.వి. రమణారెడ్డి, భువనగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజాజ్ అతిఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో పలు దుకాణాల్లో లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లు, బిల్లులు, ఎరువుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా భువనగిరిలోని శ్రీరంగ చంద్రశేఖర్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణంలో ఎరువులకు సంబంధించిన 'ఓ' ఫారం (ఖీశీతీఎ-ూ) ప్రదర్శనలో లేకపోవడం అధికారులు గుర్తించారు. దీంతో దుకాణంలో ఉన్న సుమారు రూ.3 లక్షల విలువైన ఎరువుల నిల్వలపై స్టాప్ సేల్ ఆర్డర్ జారీ చేయాలని భువనగిరి మండల వ్యవసాయాధికారికి జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇతర ఎరువులు, విత్తన దుకాణాలను కూడా తనిఖీ చేసిన అధికారులు, ఎరువులు, విత్తనాల చట్టాలకు అనుగుణంగా అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ చేపడుతున్న తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ అధికారి మల్లేశం, (టెక్నికల్) ఎస్. పావని, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకున్న మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 28**



ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్, కుటుంబ సమేతంగా మెదక్ జిల్లా నాగసానిపల్లి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల శ్రీ వనదుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మెదక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మెదక్ జిల్లా శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని ప్రార్థించారు.ఆలయ అర్చకులు ఎస్పీ దంపతులకు వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

**మీడియా టుడే న్యూస్,చెన్నరావు పేట, జూన్ 28**



మండల కేంద్రంలో గ్రామ పెద్దలు, వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ అధ్యక్షుల సమక్షం లో చెన్నారావుపేట లో గల ఫ్రెండ్స్ యువజన సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా మందుల సాగర్,ఉప అధ్యక్షులు ఆకులపెల్లి సుదర్శన్,మట్టేవాడ బాబు,ప్రధాన కార్యదర్శి బారపాక నవీన్,కార్యదర్శులుగా జంగిలి కేశవ,కోశాధికారి జంగిలి పవన్ గౌరవ అధ్యక్షులుగా బర్ల శ్రీకాంత్ ముఖ్య సలహాదారులుగా జంగిలి కిరణ్,మీసా అరవింద్ కార్యవర్గ సభ్యులు గా జిల్లా రాజు,అలువాల ప్రశాంత్కేశపాక రామ్ చరణ్,బర్ల క్రిష్,కంజర్ల శ్రీరామ్, కట్యల చరణ్,జంగిలి దిలీప్,సంతోష్ లనుఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యుడు ఇసంపెల్లి ఐలయ్య,వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు,నార్మేట యాదగిరి, సాధు రాజు, బొమ్మకంటి రాజు, బొల్లేపెల్లి మహేందర్ జంగిలి ఎషోబు, సింగిరెడ్డిఅనిల్ ,అజయ్,సురేష్,ప్రశాంత్,జె అజేయ్,మహేష్, రమేష్,భాస్కర్, సతీష్,జి రాజు తదతరులు పాల్గొన్నారు

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జూన్ 28:**

ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పోస్టాఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా మార్చడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వైద్యుడిగా ఆరోగ్య రంగంపై తనకు ప్రత్యేక అవగాహన ఉందని పేర్కొంటూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు.నియోజకవర్గంలో ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ప్రజలు అపోహలను వీడి తమ పిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, వివేకానంద, సుబూర్, లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుడు ముంతాజ్ సేట్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ, సాయి సేట్, చంద్రశేఖర్ ఆచారి, రాజు, లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రవీణ్, ధరణి, భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో మైనర్ బాలికపై లైంగిక అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి

**బాలిక ఆరోగ్యం క్షీణించడంతో వైద్య పరీక్షలు చేయించగా**

**ఐదు నెలల గర్భం దాల్చినట్లు వెల్లడి"**

**చైల్డ్ హెల్ప్‌లైన్ స్పందన కరువై విమర్శల వెల్లువ"**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 28:**
జిల్లాలోని మలహల్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఓ మైనర్ బాలికపై కొంతకాలంగా లైంగిక అత్యాచారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ సంఘటన జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వచ్చిన సమాచారం మేరకు బాలిక ఆరోగ్యం క్షీణించడంతో ఆమె తన తల్లికి జరిగిన విషయాన్ని తెలిపినట్లు తెలిసింది. అనంతరం కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు చేయించగా బాలిక ఐదు నెలల గర్భవతిగా ఉన్నట్లు వెల్లడైనట్లు సమాచారం. వెలువడిన ఆరోపణల ప్రకారం. ఇరు కుటుంబాలు రాజీకి ప్రయత్నించి గర్భస్రావం తొలగించడం కోసం మాత్రలు ఇచ్చినట్లు తెలుస్తోంది. వాటి ప్రభావంతో బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ 100 పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఈ ఘటనపై చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందన లభించలేదనిఒ సామాజిక కార్యకర్త (పేరు వెల్లడించడానికి ఇష్టపడని వ్యక్తి) ఆరోపించారు. అనంతరం సంబంధిత చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్‌ను సంప్రదించగా"ముందుగా 1098కు కాల్ చేయాలి. అక్కడి నుంచి మాకు సమాచారం వస్తేనే మేము స్పందిస్తాం"అని చెప్పినట్లు తెలిసింది. ఆపదలో ఉన్న చిన్నారులకు వెంటనే సహాయం అందించాల్సిన సమయంలో స్పందనలో జాప్యం జరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిసామాజిక కార్యకర్తలు మరియు స్థానికులు ప్రభుత్వాన్నికివిన్నవిస్తున్నారు.

# శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 28:**



శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవర్ సాయి మధుకర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో ఆదివారం ఖండ యువ సాంఘిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ్ సాయిమధూకర్ భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రను స్ఫూర్తిదాయకంగా వివరించారు. శివాజీ మహారాజ్ లేకుంటే హిందూసమాజమే ఉండేది కాదని, శివాజీ వందల కోటలు జయించి జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రోజు హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి గొప్ప వీరుడని ఆయన స్ఫూర్తితో యువత పని చేయాలని అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ చిన్ననాటి నుంచే దేశభక్తిని జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యకారిణి, వివిధ గ్రామాల నుండి వచ్చిన స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో పల్స్ పోలియో పల్స్ పోలియో కార్యక్రమాం



**నిర్మల్: జూన్ 28 మీడియా టుడే**
సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో పల్స్ పోలియో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవళి మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజాన్నీ నిర్మించడానికి తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లోఅంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారులకు శిక్షకులుగా రాయికల్ యువకుడు

**రాయికల్-మీడియా టుడే- జూన్ 28:**



రాయికల్ పట్టణానికి చెందిన ఆర్మూరి శితికంఠ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సాధించారు. ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్టాత్మక క్రీడా సంస్థ ఆస్ట్రేలియన్ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ అసోసియేషన్ నిర్వహించిన 'లెవెల్-1 స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్' పరీక్షలో విజయం సాధించాడు. దీంతో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం, మైదానంలో వారి అత్యుత్తమ ప్రదర్శనను మెరుగుపరిచేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చేందుకు అర్హత సాధించారు. అంతర్జాతీయ శిక్షకులుగా గుర్తింపు పొందిన శితికంఠను ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణవాసులు అభినందించారు.

# పంటల నష్టంపై చర్యలు తీసుకోవాలి

**దామరగిద్ద, జూన్ 28**



: మక్తల్ - నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోత ల పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో కాం ట్రాక్టర్లు పైపులైన్ కోసం చేపట్టిన పనుల కార ణంగా రైతులు వేసుకు న్న పంటలపై మొర్రం, రాళ్లు, మట్టి పైపులు వే స్తూ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆది వారం లింగారెడ్డిపల్లి గ్రామంలో పొలాలను పరిశీలించి మాట్లాడారు. పైపులైన్ పనులను 60 ఫీట్ల వెడల్పుతో చేపట్టాల్సి ఉండగా కాం ట్రాక్టర్లు నిర్లక్ష్యంగా 8 ఫీట్ల వరకు రైతుల పొ లాలను ధ్వంసం చేసి వాడుకుంటున్నారన్నారు. నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని సంబంధిత అ ధికారులను డిమాండ్ చేశారు. దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి శివారులో మక్తల్ - నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పైపులైన్ పనులను స్వయంగా నిర్వాసితుల సంఘం బృందం పరిశీలించింది. కార్యక్రమంలో ధర్మరాజు గౌడ్, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం






**రాయికల్-మీడియా టుడే-జూన్ 28:**
రాయికల్ పట్టణంలో పాటు మండలంలోని గ్రామాలలో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో 33 బూత్ లలో 5664 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలు లక్ష్యం కాగా... 5105 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి



సతీష్ కుమార్ తెలిపారు. ఇంకా మిగిలిన పిల్లలకి రేపు, ఎల్లుండి నిర్వహించే గృహ సందర్శనలో పోలియో చుక్కలు వేస్తామని అన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య, కమీషనర్ మనోహర్ గౌడ్, తహశీల్దార్ నాగార్జున, ఆర్ఐ పద్మయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బండి నడిచేదెలా?




**మహబూబ్‌నగర్, జూన్ 28**
పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నది. పోలీస్ స్టేషన్లకు ప్రభుత్వం ప్రతీ నెల ఇస్తు న్న మెయింటెనెన్స్ ఖర్చు రూ.25 వేల నుంచి రూ.50 వేలు ఏమాత్రం సరిపోవడం లేదు. ఒక్కో స్టేషన్ అధికారికి నెలకు 100-120 లీటర్ల డీజిల్ కోటా ఉంటుంది. కానీ 250-300 లీటర్ల డీజిల్ వినియోగం అవుతోంది. దాంతోపాటు బందోబస్తు, పీటీ వారెంట్లు, కోర్టు డ్యూటీ, ఎస్కార్ట్ ఖర్చులు అదనంగా ఉంటాయి. వీటన్నింటి భారం తట్టుకునేందుకు పోలీసులు పక్కచూపులు చూస్తున్నారు. ఆదాయం సమకూర్చుకునేందుకు అక్రమ దందాలు, పంచాయతీ సెటిల్‌మెంట్‌లపై దృష్టి సారించాల్సి వస్తోంది. ఈ వేటలో సా మాన్యులు బలి అవుతున్నారన్నది కూడా బహిరంగ రహస్యమే..

## డీజిల్ ఖర్చులు తడిసి మోపెడు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 78 పోలీస్ స్టేషన్‌లు ఉండగా, 6 సబ్ డివిజనల్ కార్యాలయా లు, 19 సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి. వివిధ కేటగిరీలలో పనిచేసే వి భాలన్నింటికీ కలిపి దా దాపు 1200 పోలీస్ వాహనాలు ఉన్నాయి. ఇందులో స్టేషన్ అధికారుల వాహనాలు, పె ట్రో వాహనాలు, బ్లూకోల్ట్స్, ఎస్కార్ట్, బందోబస్తు వాహనాలు ఉ న్నాయి. ఒక్క మహబూబ్‌గర్ జిల్లాలో నే 262 వాహనాలు ఉన్నాయి. వీటిలో పోలీస్ స్టేషన్ అధికారులకు ఇచ్చే వాహనాలకు 100-120 లీ టర్ల వరకు నెలకు డీజిల్ కోటా ఉంది. కానీ చాలా పోలీస్ స్టేషన్‌లు మహబూబ్‌నగర్ రూరల్, జడ్చర్ల వంటి పోలీస్ స్టేషన్ అధికారులకు నెలకు రెండొందల పైగానే డీజిల్ వినియోగం అవుతోంది. మండల పోలీస్ స్టేషన్‌లదీ అదే పరిస్థితి. ప్రతీ రోజు గ్రామాలు, ఎస్పీ కార్యాలయం, సర్కిల్ కార్యాలయం, బందోబస్తు తిరగడం వల్ల డీజిల్ కోటా కన్నా అదనంగా వినియోగం అవుతోంది. మండలంలో సీఎం బందోబస్తు ఉన్నా, మంత్రుల మీటింగ్‌లు ఉ న్నా అదనంగా డీజిల్ వి నియోగించాల్సి వస్తోంది. పోలీస్ వాహనాలకు ఇ న్సూరెన్స్‌లు కూడా చేయ డం లేదు. వాహనాలు ప్ర మాదాలకు గురైనా, టైర్లు మార్చాలన్నా, సర్వీసింగ్ ఆ తర్వాత ఇతరత్ర మెయింటెనెన్స్ కూడా సంబంధిత అధికారులే భరించాల్సి వస్తోంది.

## ఖర్చుల కోసం పక్కదారి

ఈ ఖర్చుల భారం అధిగమించేందుకు చాలామంది పోలీసులు పక్కదారులు వెతుక్కుంటున్నారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నడిచే ఇసుక దందా, అక్రమ మద్యం, కల్లు వ్యాపారాలు, భూ పంచాయతీలు, స్టేషన్‌కు వచ్చే పంచాయతీలను ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు. డబ్బులు సంపాదించే వేటలో చాలామంది పోలీస్ స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతల పర్యవేక్షణకు సమయం కేటాయించడం లేదన్నది కూడా అందరికీ తెలిసిన విషయమే. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్తే డబ్బులు ఇవ్వాల్పిందే అన్న స్థితికి వచ్చింది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టి సారించి పోలీస్ స్టేషన్‌ల నిర్వహణను మెరుగురపరిచి సామాన్యులు, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకురావాలంటే..

కొన్ని దొంగతనాల కేసుల్లో అంతర్రాష్ట్ర దొంగల ప్రమేయం ఉన్నపుడు ఆయా రాష్ట్రాలకు పోలీస్ బృందాన్ని పంపించాల్సి వ స్తుంది. వారి ఖర్చులన్నీ పోలీసులే భరించాలి. కొన్ని కేసుల లో వారం రోజుల పాటు అక్క డే ఉండాల్సి వస్తుంది. సీఎం బందోబస్తుకు వచ్చే పోలీసుల కు భోజనం ఖర్చులు, పీటీ వా రంట్లలో ఖైదీలను పట్టుకురావ డం, కోర్టు డ్యూటీ, ఐజీ కార్యాలయాలకు తిరగడం, హైకోర్టు రిట్ పిటిషన్‌లు ఉంటే కోర్టుకు తిరడగం, వీఐపీ ఎస్కార్ట్ వంటి ఖర్చులు పోలీస్ స్టేషన్‌లను నిర్వహించే అధికారులకు అదనపు భారంగా మారుతున్నాయి. కేసుల్లో నిందితులుగా ఉన్న వారిని పట్టుకోస్తే వారికి కూడా భోజన ఖర్చులు పోలీసులే భరించాల్సి వస్తోంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లా కేంద్రంలో ఎస్‌హెచ్ఓ పోలీస్ స్టేషన్‌లకు నెలకు రూ.50 వేలు, మండల పోలీస్ స్టేషన్‌లకు రూ.25 వేలు ఇస్తున్నారు. ఇది కూడా 3-6 నెలలకోసారి ఇస్తున్నారు. ఆ డబ్బులు స్టేషన్ నిర్వహణ అంటే స్టేషనరీ, టీ ఇతరత్ర ఖర్చులకు మాత్రమే సరిపోతున్నాయి. ఇదివరకు ఈ ఖర్చులు కూడా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల నుంచి వసూలు చేసేవాళ్లు.

# పాటల ఫిరంగి

మలిదశ తెలంగాణోద్యమాన్ని మలుపు తిప్పిన ప్రజా వాగ్గేయకారుల్లో సాయిచంద్ ఒకరు. రాతిబొమ్మలో కొలువైనా శివుడా అమ్మ అర్తనాదం విలువ నీకు తెలియదా అంటూ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ సాయిచంద్ ఆలపించిన పాట ఇప్పటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉంది. "అయ్యోడివా నీవు అమ్మోడివా" అంటూ అతను ప్రదర్శించిన ధిక్కారం ఇప్పటికీ తెలంగాణ వాదుల్లో కొలువైంది. నాలుగు పదుల వయస్సు లోపలే మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పడంలో తన ఆటపాటల ద్వారా మైమరిపించిన సాయిచంద్ సామాన్య కుటుంబంలో జన్మించాడు. తండ్రి, పెద్దన్న విప్లవ భావజాలంతో ముడిపడిన అనుబంధం సాయిచంద్‌ను తెలంగాణలోనే అతికొద్దిమంది ప్రజాగాయకుల్లో ఒకరిగా నిలిపింది. వేద సాయిచంద్ వేదిక ఎక్కాడంటే చాలు జన హృదయాలు ఆవేశం, ఆవేదనతో పొంగిపొర్లేవి అంటే ఇందులో ఎలాంటి అతిశయోక్తి లేదు. నా గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ కోసమే పాడతానన్న సాయిచంద్ తాను తుది శ్వాస వీడిచే వరకు అందుకనుగుణంగా కట్టుబడి ఉండడం అతని నిబద్ధతతకు నిలువెత్తు నిదర్శనం. సాయిచంద్ 2023 జూన్ 29న నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బిజినేపల్లి మండలం కార్కొండలోని తన చిన్న వ్యవసాయ క్షేత్రంలో గుండెపోటుకు గురై మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయనపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

**- నాగర్‌కర్నూల్, అమరచింత**

తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన గాన గాంధర్వుడు మన సాయిచంద్ అని చెప్పవచ్చు. పాఠశాల స్థాయి నుంచే గాయకునిగా ఉన్న సాయిచంద్ రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా అనే పాట ఓ వేదికపై పాడే అవకాశం వచ్చింది.. అదే వేదికపై ఉన్న కేసీఆర్ సాయిచంద్ పాటకు మంత్రముగ్ధులు కావడంతో పాటు కంటతడి పెట్టుకున్నారు. ఈ పాట యావత్ తెలంగాణ ప్రజల మనసును కదిలించింది. ఇదే పాట సాయిచంద్ జీవితాన్ని ఓ మలుపు తిప్పిందని చెప్పవచ్చు.

## సాయిచంద్ కుటుంబ నేపథ్యం

వేద సాయిచంద్ అప్పట్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రస్తుతం వనపర్తి జిల్లాలోని అమరచింతలో 1984 ఆగస్టు 20న వెంకటరమణ, మణెమ్మ దంపతులకు రెండవ సంతానం. స్థానికంగా ఒకటి నుంచి 3వ తరగతి వరకు లిటిల్ ఫ్లవర్ పాఠశాల, 4 నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, 6 నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ హైస్కూల్లో చదువుకున్నారు. 2001-03ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. 2003-06వరకు హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో గల ఎస్‌వీఎస్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. 2007 నుంచి 2010వరకు ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు లిటరేచర్ పీజీ పూర్తి చేశారు. పీహెచ్‌డీ అప్లై చేసినప్పుడే తెలంగాణ ఉద్యమం బాట పట్టినట్లు తెలిసింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నప్పుడే పీడీఎస్‌యూ హైదరాబాద్ సిటీ సెక్రటరీగా, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సాయిచంద్ పని చేశారు. ఇంటర్ చదువుతున్నప్పుడే తల్లి మృతి చెందారు. తండ్రి వెంకటరాములు, న్యూడెమోక్రసీ పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ అరుణోదయ కళాకారుడిగా అనేక పాటలు పాడేవాడు. 2011లో రజినితో సాయిచంద్ ప్రేమ వివాహం చేసుకున్నారు.

## నల్గొండ వేదిక నుంచే వెలుగులోకి వచ్చిన సాయిచంద్

ఉస్మానియా యూనివర్సిటీలో శ్రీకాంతాచారితో కలిసి సాయిచంద్ ఉండేవారు. ఒక్కసారిగా శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమం కోసం 2009లో తన ప్రాణాలర్పించడంతో సాయిచంద్ తీవ్రంగా కలత చెందినట్లు తెలిసింది. అదే క్రమంలో నల్గొండ జిల్లా కేంద్రంలో శ్రీకాంతాచారి సంస్మరణ నిర్వహించడం ఆ సభలో వేదికపై సాయిచంద్‌కు పాట పాడే అవకాశం వచ్చింది. తాను రాసిన రాతిబొమ్మల్లో కొలువైన శివుడా అనే పాట పాడడంతో అదే వేదికపై ఉన్న కేసీఆర్‌కు కంటతడి పెట్టించడంతో పాటు సాయిచంద్ పాడిన తీరు హృదయాన్ని హత్తుకుంది. దీంతో వేలాది వచ్చిన జనాలు సాయి పాటకు మంత్రముగ్ధులై కంటతడి పెట్టారు. అప్పటి నుంచి రసమయి కొనసాగిస్తున్న ధూంధాంలో సాయిచంద్‌కు కేసీఆర్ అవకాశమిచ్చి వెంట పెట్టుకున్నారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ చేపట్టిన అనేక సభల్లో తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ రాష్ట్ర ప్రజల్లో సాయిచంద్ చెదరని ముద్ర వేసుకున్నారు. తన గళంతో మంత్రముగ్ధులను చేశాడు. 2014లో జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సాయిచంద్ తనదైన కీలక పాత్ర పోషించాడని చెప్పవచ్చు.

## బీఆర్ఎస్ పార్టీలోనూ సముచిత స్థానం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరించిన సాయిచంద్‌ను మాత్రం విస్మరించలేదు. ప్రభుత్వ పథకాలు, అధికారిక కార్యక్రమాలు కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభల్లో సాయిచంద్ లేనిదే ఆ సభ జరిగేది కాదు. రాష్ట్రంలో ఏ మూలన సభ జరిగినా ఆలస్యమవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు క్యాబినెట్ మంత్రులు చెప్పిన ఆ సభలో సాయి ఉన్నాడు. ఎంత ఆలస్యమైనా జనాలను ఆపగలుగుతాడని కేసీఆర్ నమ్మకంగా చెప్పేవాడు. అదే నమ్మకంతో కేసీఆర్ 2019లో నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్, 2021లో ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ టికెట్లను ప్రకటించి అనివార్య కారణాల వల్ల విరమించుకున్నాడు. 2021లో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్‌గా సాయిని నియమించాడు. ఆ పదవిలో 19నెలల పాటు కొనసాగిన సాయి హఠాన్మరణం సంభవించింది.

## 29న అమరచింతలో సాయి మూడవ వర్ధంతి

సాయిచంద్ మూడవ ఈ నెల 29న అమరచింతలో జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా సాయిచంద్ సతీమణి మాజీ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ రజిని అమరచింతలో సాయిచంద్ విగ్రహం ఇది వరకే ఏర్పాటు చేశారు. 29న అమరచింతలో జరిగే వర్ధంతి సభకు మాజీ మంత్రులతో పాటు మాజీ ఎమ్మెల్యేలను సాయిచంద్ అభిమానులను పిలిచి వర్ధంతి సభ చేసే యోచనలో ఆయన సతీమణి రజిని ఉన్నట్లు తెలిసింది.

## సాయిచంద్ ఆశయాలను కొనసాగిస్తా

**- రజిని సాయిచంద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్**

తన భర్త దివంగత సాయిచంద్ ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతో శ్రమించారు. ఆయన ఆశయాలను కొసాగిస్తాను. ప్రజా గొంతుకగా నిలబడి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తన భర్త రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో పని చేశారు. ఆయన గుర్తుగా ఆయన జన్మించిన అమరచింతలో సాయి విగ్రహం ఏర్పాటు చేశాను. సాయి మన మధ్యల లేకున్నా ఆయన పాట ప్రతీ గ్రామంలో ఆయన అభిమానుల్లో చిరస్మరణీయంగా ఉంది. 29వ తేదీన సాయిచంద్ వర్ధంతిని ఆయన అభిమానుల మధ్య నిర్వహించడానికి సన్నద్ధమవుతున్నాం.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103